# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ ఆదివారం, 17 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 18 పేజీలు 08 వెల : 6/-


## నచ్చనోళ్లపై అధికారాన్ని వాడబోను

- పేదవాడు ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా సంక్షేమాన్ని అందిస్తా
- వ్యక్తిగత పగకోసం పదవిని వాడను
- ఆ స్థాయి ఉంటేనే శత్రువుగా భావిస్తా..
- హసిత భాష్పాలు పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


పేదల ఆత్మగౌరవ మే అసలైన అభివృద్ధి అని, భవనాలు ఎవరైనా కడతారని, అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగులు కాదని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పేదలు ఆ త్మగౌరవంతో తలెత్తు కోవడమే అభివృద్ధి అని సి ఎం రేవంత్ వ్యాఖ్యానించారు. 4లక్షల ఇందిరమ్మ ఇళ్లతో పేదలు ఆత్మగౌరవంతో బ్రతుకబోతున్నార ని అన్నారు. రేషన్ కార్డులు, సన్నబియ్యంతో పేద ల ఆత్మగౌరవం పెంచామని ముఖ్య మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని కళ్యాణ్‌నగర్‌లోని టిజి జెన్‌కో ఆడిటోరియంలో ప్రముఖ కవి అందెశ్రీ ప్రచురించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని సిఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ తెలంగాణ సమాజం కవులకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. ఉద్యమకారులు ఎవ రూ తాను ఉద్యమకారుడినని చెప్పుకోరని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కొందరు నకిలీ ఉద్యమకారులు తామే ఉద్యమకారుల మంటూ చెప్పుకుంటూ తిరుగుతున్నారని ఆయన విమర్శించారు. వారు అలా చెప్పుకొని తిరగడానికి కారణం నిజమైన ఉద్యమకారులు ఎవ్వరూ కూడా తాము ఉద్యమకారులమని చెప్పుకోకపోవ డమేనని అభిప్రాయపడ్డారు. అందెశ్రీ లాంటి వారు ఎప్పుడూ తాము ఉద్యమకారులమని చెప్పుకోలేదన్నారు. ఉద్యమకారులమని చెప్పుకున్న వాళ్లకు టివిలు, పేపర్లు, వేలకోట్ల ఆస్తులు వచ్చాయని సిఎం ఆరోపించారు. గూడ అంజయ్య, అందెశ్రీ, గద్దర్, గోరెటి వెంకన్న లాంటి కవులు తెలంగాణ ప్రజల్లో స్ఫూర్తి నింపారన్నారు. అందెశ్రీ, గద్దర్‌లు తెలంగాణ ప్రజల స్వేచ్ఛను ఆకాంక్షించారని ఆయన అన్నారు.

### తనకు నచ్చని వారిపై అధికారాన్ని ఉపయోగించను

తాను ఎవరిని శత్రువు గా చూడనని, తాను శత్రువుగా చూడాలంటే వారికి ఆ స్థాయి ఉండాలని సిఎం అన్నారు. తనకు నచ్చని వారిపైన అధికారాన్ని ఉపయోగించే మూర్ఖుణ్ణి కాదని ఆయన అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం తన పదవిని వాడనని, పేదల కోసమే పని చేస్తానని, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. 2006లో తాను రాజకీయాల్లోకి వచ్చానని తాను 17 ఏళ్ల లో ముఖ్యమంత్రి అయ్యానని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని వారి అభ్యున్నతి కోసం ఉపయోగిస్తానని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజలు తనపై పెద్ద బాధ్యతను పెట్టారని నా గెలుపే నా ప్రత్యర్థులకు దుఃఖం అని, తాను సిఎంగా సంతకం పెట్టడమే వాళ్ల గుండెలపై గీత పెట్టినట్లు అయ్యిందని ఆయన అన్నారు.

### సుందరీమణులతో జయ జయహే తెలంగాణ పాట పాడించా

109 దేశాల నుంచి వచ్చిన సుందరీమణులతో జయ జయహే తెలంగాణ పాట పాడించానని, ఇంత కంటే ఇంకా ఏం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ తల్లి ముందు వారిని మోకారిల్లేలా చేశానని సిఎం రేవంత్ తెలిపారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే నా లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రపంచంలో గొప్ప రాష్ట్రంగా తెలంగాణను మారుస్తానని ఆయన పేర్కొన్నారు.




## నేటి నుండి బీహార్‌లో..

## ఓట్ అధికార్ యాత్ర

**16 రోజులు.. 20 కంటే ఎక్కువ జిల్లాలు, 1300 కిలోమీటర్లు**

**సెప్టెంబర్ 1న పాట్న గాంధీ మైదానంలో ఒక వ్యక్తి.. ఒక ఓటు..**

**ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే యుద్ధం పేరిట భారీ బహిరంగ సభ**

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

కాంగ్రెస్ అగ్ర నాయకుడు, పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మరో పాదయాత్రను చేపట్టనున్నారు. ఓక వ్యక్తి.. ఒక ఓటరు.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే యుద్ధం పేరిట బీహార్లో నేటి నుండి 16 రోజులపాటు 1300 కిలోమీటర్ల మేర పాదయాత్రను శ్రీకారం చుట్టనున్నారు. ఈ యాత్రతో ఎలక్షన్ కమిషన్, భారతీయ జనతా పార్టీని ఇరుకున పెట్టనున్నది. యాత్ర భారత రాజకీయాలలో గణనీయమైన చర్చకు దారి తీయనున్నది. ముఖ్యంగా ఎన్నికల సమగ్రతకు, ఓటర్ జాబితా, పారదర్శకతపై ప్రభావం చూపనున్నది. కాంగ్రెస్, దాని మిట్ట పక్షాలు ఈసీ వైఫల్యాలపై నిత్యం ప్రశ్నిస్తున్నాయి. ఇటీవల రాహుల్ గాంధీ కర్ణాటకలోని మహాదేవపూర్‌లో లక్షా ఓట్ల తేడాపై రాహుల్ చేసిన ఆరోపణలు దేశవ్యాప్తంగా ఈసీ తయారుచేస్తున్న ఓటరు జాబితాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు

మిగతా 6లో..



## పోలవరంను.. కూలవరం అనే ధైర్యం ఉందా?

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఆంధ్రప్రదేశ్ లో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు కాఫర్ డ్యామ్ కుంగిపోవడంపై కాంగ్రెస్, బిజెపికి మాట్లాడే ధైర్యం ఉందా అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫైరయ్యారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. జాతీయ హోదా ఇచ్చి, ఎన్డీఏ ప్రభుత్వమే నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టులో కాపర్ డ్యాం కుంగిపోయి, కొట్టుకుపోయినా %చీణూూ%కి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. అదే కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే.. కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బిజెపి నేతలకు పోలవరంను.. కూలవరం అనే దమ్ము ధైర్యం ఉందా? అని నిలదీశారు. "అసెంబ్లీ ఎన్నికల వేళ అత్యంత అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై కేవలం 24 గంటల్లోపే %చీణూూ% ను దించి బిఆర్ఎస్ పై బురజల్లిన బిజెపి నేతలు.. కళ్లముందు రెండోసారి కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్ పై ఎందుకు మౌనంగా ఉన్నారు?. తెలంగాణకు వరప్రదాయిన అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరంకు మరో నీతా?. ఏకంగా 10 అడుగుల వెడల్పు, 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యాంను గుట్టుచప్పుడు కాకుండా ఎపిలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తున్నారు. అదే తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్ పోయలేదు. దీనికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర[illegible]త్వమే" అని కెటిఆర్ మండిపడ్డారు.

## బిల్లులపై రాష్ట్రపతికి, గవర్నర్లకు గడువు ఉండదు

**సుప్రీంకు కేంద్రం లేఖ**



న్యూఢిల్లీ చట్టసభల్లో ఆమోదింపబడిన బిల్లులు గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలని సుప్రీంకోర్టు గతంలో ధర్మాసనం ఆదేశించింది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నరు ఆర్.ఎన్.రవి ఆమోదించకుండా తన దగ్గరే ఉ ంచుకోవడం సరికాదని ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు చెప్పిన విషయం తెలిసిందే. తాజాగా కేంద్ర ప్రభుత్వం న్యాయస్థానానికి క్లారిటీ ఇచ్చింది. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్‌ల ఆమోదానికి గడువు విధించే అధికారం కోర్టుకు ఉండదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కొన్ని విషయాల్లో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే రాజ్యాంగపరంగా గందరగోళం తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. బిల్లులపై గవర్నర్లు అంగీకారం తెలిపే విషయంలో కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ.. గడువు విధించడం వల్ల రాష్ట్రపతి, గవర్నర్ల అత్యున్నత స్థానాన్ని తగ్గించినట్లు అవుతుందని కేంద్రం తెలిపింది.

## బనకచర్ల కోసమే కాళేశ్వరం లేదంటున్న సిఎం

**మాజీ మంత్రి, సూర్యాపేట ఎంఎల్‌ఎ గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

స్వాతంత్ర్య దినోత్సవం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరు ఆయన గురువు, ఎపి సిఎం చంద్రబాబు ప్రసంగానికి కొసాగింపుగా ఉందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎంఎల్‌ఎ గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. గోదావరిలో నీళ్లు లేవని చెప్పకుండా, కాళేశ్వరం లేదని చెప్పడం అంటే కేవలం బనకచర్లకు మద్దతు ప్రకటించడమేనని అన్నారు. కాళేశ్వరం నుంచి 240 టిఎంసిలకు పైగా నీళ్లను వాడుతున్నామని చెప్పలేదంటే బనకచర్లకు అనుమతిస్తున్నట్లే అని స్పష్టమవుతోందని అన్నారు. బనకచర్ల కట్టి తీరుతామన్న చంద్రబాబుకు అనుకూలంగానే కాళేశ్వరంలో తమకు నీళ్లు అవసరం లేదని అన్నట్లు ఉ ందని, ఇది ముమ్మాటికీ తెలంగాణ ప్రజలను మోసం చేయడానికే అన్నారు. వాస్తవంగా గోదావరిలో మిగులు నీళ్లు లేవని, పక్క రాష్ట్రంలో కట్టే ప్రాజెక్టులకు నిరాకరించాలని, కానీ రేవంత్ మాత్రం చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్‌ను ఇక్కడ చదివి వినిపించారని అన్నారు. బనకచర్లకు అనుమతులు రావాలంటే కాళేశ్వరంను రికార్డులో నుంచి మాయం చేయాలనే కుట్ర జరుగుతోందని, చంద్రబాబు కుట్రలో భాగంగానే ఇక్కడ రేవంత్ రెడ్డి మాట్లాడారని అన్నారు. కాళేశ్వరంపై ఉన్న నంది మేడారం, కన్నెపల్లి, గాయత్రి పంప్‌హౌస్‌లను ప్రారంభించారంటే కాళేశ్వరం ప్రాజెక్టు అంతా బాగున్నట్లే అన్నారు. కాళేశ్వరం ద్వారా గత ఎనిమిది పంటలకు నీళ్లు ఇచ్చినట్లుగానే ఈ ప్రభుత్వం ఆయకట్టు ప్రాంతాలకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. ఇక్కడి మంత్రి ఉత్తమ్ దేవాదుల నుంచి నీళ్లు ఇస్తామంటూ కొత్త పాట అందుకున్నారని, దేవాదుల నీళ్లు ఇస్తామన్న ప్రాంతానికే ఇప్పటివరకు ఇవ్వలేదని, ఎస్ఆర్ఎస్‌పి 40 ఏళ్లు గడిచినా మొత్తం ఆయకట్టుకు ఇప్పటి వరకు నీళ్లు ఇవ్వలేదని, దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్లు తెస్తామనేది మోసం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంపుహౌస్‌ను ప్రారంభించి ఈ ప్రాంత రైతాంగానికి నీరు ఇవ్వాలని, కాళేశ్వరంపై కాంగ్రెస్ చెప్పిందంతా అబద్ధమని రుజువైందని అన్నారు. నందిమేడారం పంపు ఆన్ చేస్తే మిడ్ మానేరుకు నీళ్లొచ్చాయని, అలాగే మిగతా పంపులు

## టైమ్స్ ఆఫ్ వార్త ఎఫెక్ట్

## కుంగిన కట్టకు తాత్కాలిక మరమ్మతులు






కుంగి, నెర్రెలు పట్టిన మారేడు గుండా చెరువు కట్ట

**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు జిల్లా ప్రతినిధి :**
మారేడుగొండ చెరువు కట్టకు నీటిపారుదల శాఖ ఏఈబీల ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. కుంగినెలు పట్టిన మారేడు కొండ చెరువు కట్ట అనే శీర్షిక టైమ్స్ ఆఫ్ వార్తలు కథనం రచయితమైంది దీనిపై స్పందించిన అధికారులు చెరువు కట్ట వద్దకు చేరుకొని మరమత్ పనులు చేపట్టారు. వార్త కథనం ద్వారా కట్ట మరమ్మతుకు శ్రీకారం చుట్టేలా చర్యలు తీసుకున్న టైమ్స్ ఆఫ్ వార్త పత్రికకు ఆయకట్టు రైతులు, మత్స్యకారులు కృతజ్ఞతలు తెలిపారు.

## డోర్నకల్ బిజెపిలో శంకర్ నాయక్ జోరు..

- డోర్నకల్ గడ్డపై కాషాయం జెండా ఎగరవేయడమే లక్ష్యంగా వ్యూహా ప్రతి వ్యూహాలు..
- శంకర్ నాయక్ స్థానికుడు కావడంతో పెరిగిన జనాదరణ..
- శంకర్ నాయక్ ఏ కార్యక్రమం చేపట్టిన వందలాదిగా నడుస్తున్న కాషాయ కార్యకర్తలు.

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**



డోర్నకల్ నియోజకవర్గ ప్రజల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నటు వంటి అనేక సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేయడం కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం చేపట్టిన మహా సంపర్క్ అభియాన్ ఇంటింటా బిజెపి అనే కార్యక్రమం డోర్నకల్ నియోజక వర్గంలో బిజెపి నాయకులు గుగులోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో విస్తృతంగా సాగుతుంది. శంకర్ నాయక్ వెంట నియోజకవర్గ పార్టీ శ్రేణులు కదానోత్సాహం తో కదులుతున్నారు. ఈ రాష్ట్రంలో బిజెపి ప్రత్యామ్నాయంగా జనాలు భావిస్తున్నారనే విషయం అందరికీ తెలిసిందే. డోర్నకల్ నియోజకవర్గంలో జనాలు బిజెపిని విశ్వసిస్తున్నారు. బిజెపి పార్టీని నియోజకవర్గంలో అధికారంలోకి తెచ్చే విధంగా స్థాని కుడైన గుగులోత్ శంకర్ నాయక్ తీవ్ర ప్రయత్నాలు చేస్తు న్నారు. అంతేకాకుండా ఆయన వెంట కొత్త పాత క్యాడర్ నడు స్తుండడంతో రాష్ట్ర పార్టీ కూడా డోర్నకల్ వైపు చూస్తున్నట్లు ఇటీవల జరిగిన పరిణామాలు చూస్తుంటే అర్థమవుతుంది. గత కొంతకాలంగా డోర్నకల్ నియోజకవర్గంలోని వివిధ మం డలాలలో బిజెపి నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో వారు చురుగ్గా పాల్గొంటూ వారి వెంట వందల సంఖ్యలో కార్యకర్త లను ఆయన అభిమానులను మును పెన్నడూ లేని విధంగా పాల్గొనేలా చేయ డం విశేషం. ప్రస్తుతం శంకర్ నాయక్ రాకతో డోర్నకల్ లో బిజెపి మంచి ఊపు మీద ఉంది. ప్రభుత్వంపై పోరాటం చేసే విషయంలోనూ ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల మద్దతు కూడగట్టడం లోను బిజెపి నాయకులు గుగులోత్ శంకర్ నాయక్ విజయం సాధిస్తున్నారని చెప్పవచ్చని డోర్నకల్ సీనియర్ బిజెపి నాయకుల అభిప్రాయం. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు బిజెపిని విశ్వసిస్తున్నారని, అలాగే క్షేత్రస్థాయిలో పోరాటం చేయగలిగిన స్థానికుడైన గుగులోత్ శంకర్ నాయక్ వెంట కార్యకర్తలు ఎక్కువమంది ఉన్నారని వారందరిని ఆక్టివ్ చేసి ముందుకు వెళ్లగలిగేది ఆయనే గనుక శంకర్ నాయక్ కి బిజెపిలో మంచి పదవి ప్రకటిస్తే డోర్నకల్ నియోజకవర్గంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ప్రజల అభిప్రాయం. శంకర్ నాయక్ పార్టీలో చేరిన నుంచి వరుస పర్యటనలతో, పరామర్శలతో నియోజకవర్గంలో నిత్యం ప్రజల్లో మమేకమవడంతో డోర్నకల్ బిజెపిలో కొత్త ఉత్సాహం పెరిగి వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలుపుపై కార్యకర్తలు బిజెపి అభిమానుల్లో ధీమా పెరిగిందని చెప్పవచ్చు. పార్టీలో కొత్త ఉత్సాహం తీసుకొచ్చేందుకు శంకర్ నాయక్ గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ, వివిధ పార్టీల నుంచి అసంతృప్తితో ఉన్న నాయకులు శంకర్ నాయక్ తో టచ్ లో ఉన్నట్లు గుసగుస లు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా అతీ త్వరలో వివిధ పార్టీలకు గుడ్ బాయ్ చెప్పి శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరేందుకు సిద్ధమయ్యారని విశ్వాసనీయవర్గాల సమాచారం. అతనిలో బిజెపిని అధికారంలోకి తీసుకురా వాలని సంకల్పం దృఢంగా కనిపిస్తుందని పలువురి అభిప్రా యం. ఏది ఏమైన డోర్నకల్ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ప్రజాభిప్రాయం.



## శ్రీకృష్ణ వేషధారణలో చిన్నారి

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారి శ్రీకృష్ణుని వేషధారణలో చూపరులను అలరించింది. చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లవాడుగా తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడు వెన్న దొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసులను దోచుకున్నాడు ఈ పవిత్రమైన రోజు చిన్నారులను కన్నయ్య రూపంలో అలంకరించి పూజిస్తారు.

## అసంపూర్తి బ్రిడ్జి పనులతో ప్రజల అవస్థలు

- ముత్తడి పోస్తున్న మారేడు గుండ చెరువు
- లోతట్టు గ్రామాలకు స్తంభించిన ప్రజా రవాణా

**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు జిల్లా ప్రతినిధి :**





ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట శివారులో గల మారేడుగొండ మత్తడి అవుట్ ఫ్లో వాటర్ బ్రిడ్జి నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. శనివారం ఉదయం నుండి మారేడుగొండ చెరువు మత్తడి పడతుండడంతో వరద నీరు రోడ్డుపై నుండి వెళ్తుండడంతో లోతట్టు గ్రామాలకు రవాణా స్తంభించింది. గతంలో రోడ్డుపై ఉన్న లో లెవెల్ బ్రిడ్జి కారణంగా వర్షాకాలంలో మత్తడి వరద నీరు కారణంగా రోడ్డుపై వరద నీరు వెళ్లడంతో ప్రజలు ఇబ్బంది పడేవారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకొని పనులు ప్రారంభించారు. పనులు నెమ్మదిగా జరుగుతుండడంతో ప్రస్తుతం స్లాబ్ వర్క్ పూర్తయింది. కానీ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోసి రోలింగ్ చేసి చదును చేయాల్సి ఉండడం, బ్రిడ్జికి ఇరువైపులా గైడ్వాల్ నిర్మించడం వంటి పనులు చేయకపోవడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం పోలీసులు ద్విచక్ర వాహనాలు మాత్రమే అనుమతించడంతో అవి మాత్రమే వెళుతున్నాయి. ఆటోలు, జీవులు, బస్సులు, లారీలు ఈ మార్గం గుండా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాంట్రాక్టర్ చేత పనులు పూర్తి చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తకు పలువురి పరమార్శ


**టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :**



జెడి మల్లంపల్లి మండలంలోని మంచినీళ్ళపల్లిలోని పార్టీ క్రియాశీల సభ్యుడు మోత్కూరి రాజ్ కుమార్ ఆరోగ్య పరిస్థితి బాగా లేనందున వారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్, మాజీ ఎంపిటిసి మాచర్ల ప్రభాకర్, జిల్లా యూత్ అధికార ప్రతినిధి రేణికుంట్ల సురేష్, కట్ల గణపతి, జిల్లా యూత్ వింగ్ చోటు మొహమ్మద్ పాల్గొన్నారు.

## ప్రదానంలో సిపిఐ నేతలు

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



చింతకాని మండలం పందిళ్లపల్లి గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి మండే వెంకటేశ్వర్లు కుమార్తె అనూష ప్రదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మల్లికార్జునరావు, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, గ్రామ నాయకులు మండే కృష్ణయ్య, లింగయ్య, కాంగ్రెస్ గ్రామ నాయకులు అలవాల జనార్ధన్, రాంబాబు తదితరులున్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన ఐదుగురిపై కేసు నమోదు..

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

స్వాతంత్రం దినోత్సవం ఆగస్టు 15సందర్భంగా మద్యం నిషేధం డ్రై డే, మండలంలో నిబంధనలను ఉల్లంఘించి మద్యాన్ని అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులు, మరియు కల్లుని అమ్మినటువంటి ఇద్దరు వ్యక్తులపై 5 కేసులు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టామని ఎస్సై, ఆంజనేయులు తెలిపారు.

## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్రాధికారులు

**తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్, అజయ్ కుమార్..**

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



బిక్కనూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్రస్థాయి అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, డీఎంఈ నరేంద్రకుమార్, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్‌లు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. మందుల నిల్వ గదులు, రక్తపరీక్ష కేంద్రం, వార్డులు వంటి విభాగాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు నమోదైన డెంగ్యూ కేసులు, ప్రతిరోజు జరిగే రక్తపరీక్షలు, మందుల నిల్వలు, పేషెంట్ల వివరాలపై వైద్యురాలు డాక్టర్ హేమిమాను ప్రశ్నించారు. వర్షాకాలంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీల వివరాలను తెలుసుకుని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. మందుల నిల్వలు తగినంతగా ఉంచుకోవాలని ఆదేశించారు. తనిఖీల అనంతరం వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు డాక్టర్ హేమిమాను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.



## వరదల వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి**

**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు జిల్లా ప్రతినిధి :**



భారీ వర్షాల కారణంగా పెద్ద మొత్తంలో పంటలకు నష్టం వాటిల్లిందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శనివారం రోజున తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో ఆమె గ్రామస్తులతో కలిసి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. తదనంతరం బడే నాగజ్యోతి మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జంపన్న వాగు పొంగిపొర్లడం వల్ల మేడారం చుట్టుపక్కల గల పంట పొలాలు భారీగా దెబ్బతిన్నాయని, రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారని, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.మేడారం దగ్గర ఉన్న జంపన్న వాగుకు కరకట్ట ఎత్తు పెంచి చుట్టుపక్కల ఉన్న పంట పొలాలను, మరియు సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు నీళ్లు రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని ఆమె అన్నారు. మంత్రి సీతక్క కోట్ల రూపాయల నిధులు తెచ్చామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప మేడారంలో అభివృద్ధి శూన్యమని ఆమె ఎద్దేవా చేశారు.మంత్రి సీతక్క ఇక్కడి ప్రజల ఓట్లు వేసుకొని గెలిచిన తర్వాత ఈ ప్రాంతానికి ఏమి అభివృద్ధి చేశారో ఈ ప్రాంత ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, జిల్లా నాయకులు ఎట్టి జగదీష్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిడం బాబురావు, మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్, గ్రామకమిటి అధ్యక్షులు గజ్జెల సమ్మయ్య, సీనియర్ నాయకులు, ఎండీ రఫిక్, సిద్దబోయిన నర్సింగరావు, ఇర్ప విజయ, మాదరి కేశవరావు, వాల్లేపు సారయ్య, గుర్రాల రాజిరెడ్డి, మెండు సమ్మిరెడ్డి, బేండల నర్సయ్య, మాజీ వార్డ్ నెంబర్ ఇప్ప సతీష్, యూత్ నాయకులు ఆలం అర్జున్, చిడం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (17-08-2025)1_times of varha main (13-2).qxd 8/17/2025 6:26 AM Page 3

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
17-08-2025


# నాళాల అభివృద్ధికి నిధులు కేటాయించినా పనుల్లో ఎందుకు జాప్యం..

**అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రంగదాముని చెరువు వద్ద నుంచి (ఐడిఏల్) కూకట్పల్లి బస్ డిపో వద్ద వరకు నిర్మితమవుతున్న నాలా పనులను పరిశీలించారు... గత ప్రభుత్వంలో కేటీఆర్ ఎన్ హెచ్ డి బి నిధులు కేటాయించగా సున్నం చెరువు నుండి మైసమ్మ చెరువు వరకు కామనీ చెరువు నుండి ముళ్ళ కత్వా చెరువు వరకు నాల వాల్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించినా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. స్థానిక కార్పొరేటర్లు ఇరిగేషన్ మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నపాలు విన్నవించినా స్పందించకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే అన్నారు. హైడ్రా అధికారులు కూల్చిపోవడం తప్ప ఆపై వచ్చే సమస్యలకి పరిష్కారం లేకుండా పోతుందని అన్నారు. గత ప్రభుత్వంలో కట్టిన రిటర్నింగ్ వాల్స్ వల్లనే ఇప్పుడు సేఫ్ జోన్ లో ఉన్నామని ఏమ్మెల్యే తెలిపారు. వర్షాలు వచ్చినప్పుడు హడావుడి చేసే అధికారులు కాస్త ముందు చూపుతో స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి సమస్య రాకుండా చూడాలని తెలిపారు. ఇప్పటికే 103 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి రెండున్నర ఏళ్ళు గడుస్తున్నా పనుల్లో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేయాలని అలాగే నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు.. ఏదైనా ఇబ్బంది ఉన్నయెడల తనను సంప్రదించాలని.. ఇప్పటికే చాలా ఆలస్యమైందని దీనివల్ల స్వాన్ లేక్ అపార్ట్మెంట్ పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందువలన వీలైనంతవరకు త్వరగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు , డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్,ఎస్ ఎన్ డీపి, మున్సిపల్, వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి అధికారులు, తదితరులున్నారు.

## నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ టీఎస్ఆర్టీసీ డిపోకు కేటాయించిన రెండు కొత్త ఎక్స్ప్రెస్ బస్సులను శనివారం ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నిజామా బాద్–జహీరాబాద్ (వైఆ బోధన్, బాన్సువాడ, నిజాం సాగర్) మార్గంలో ఒకటి, బాన్సువాడ–నారాయణఖేడ్ (వైఆ పిట్లం, నిజాంపేట్) మార్గంలో మరొకటి నడవనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం అమల్లోకి రావడంతో మహిళలు, విద్యార్థినుల ప్రయాణాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. పెరిగిన రద్దీని తగ్గించేందుకు కొత్త బస్సులు అందుబాటులోకి వస్తున్నాయని గుర్తుచేశారు. రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, డిపో మేనేజర్ ఆర్. సరిత దేవి, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనసూర్యమ్మ మృతి పట్ల నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని గ్రామంలో బచ్చు అనసూర్యమ్మ మృతి పట్ల ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ నివాళులు అర్పించారు. నివాళులు అరిపించిన వారిలో మజీద్ కాశీమ్ ,వెంకట్ నారాయణ్, బండి పూర్ణచందర్ రావు, సూత్రపు రాంబాబు , కొడవకంటి చంద్రమౌళి , బచ్చు వీరబాబు తదితరులు నివాళులు అర్పించారు.

## చిన్న మండవలో గోడ గడియారాలు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టివిక్రమార్క ఫోటోతో ఉన్న గోడగాడియరాలు పంపిణి చేసిన చిన్నమండవ గ్రామ కాంగ్రెస్ కమిటీ. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు, డోకుపర్తి గోపి, మరీదు రామకృష్ణ గౌడ్, మండల సేవాదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, పర్చాగాని సీతయ్య, పర్చగాని నాగేశ్వరావు, మోచర్ల చంద్రశేఖర్, వలపట్ల రమేష్, కాశీమాల అశోక్, మోచర్ల హరీష్ బాబు, అమర్లపూడి రాజశేఖర్, మొగిలి వెంకటేశ్వర్లు, లబ్దిదారులు గుండ్ల ప్రభుదాస్–బేబీరాణి కార్యకర్తలు గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.

## గడియారాలు పంపిణీ కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మత్కేపల్లిలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క గోడ గడియారాలు పంపిణీ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కంచం కోటేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బొల్లకొండ రామారావు , సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు, మాజీ సర్పంచ్ తిరుపతి అంజయ్య, నర్సంశెట్టి శ్రీనివాసరావు, వలమల నాగేశ్వరరావు, నర్సింశెట్టి దేవేందర్రావు, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గోద ప్రసాద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలులో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ డివిజన్ ఇంద్రానగర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం వేడుకలను ప్రారంభించారు చిన్నారుల శ్రీకృష్ణ వేషధారణలో కోలాటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో యాదవ సంఘం నాయకులు నాగరాజు తిరుపతి, మధు సత్యం, లక్ష్మయ్య, గొట్టిముక్కలవెంకటేశ్వరరావు, శివచౌదరి, కామినేని వాసు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల జోలికి వెళ్లొద్దు..

- ఫుట్ పాత్ మీద చిరు వ్యాపారస్తులకు అండగా ఉంటాం..
- ఎట్టి పరిస్థితిలో వారి జోలికి వెళ్లొద్దని అధికారులకు ఆదేశాలు..
- ఎమ్మెల్యే కృష్ణా రావు



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కేపిహెచ్ బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కేపీహెచ్ బి డివిజన్లోని 4 వ ఫేస్ లోని పర్యటించారు ..ప్రధానంగా ఫుట్ పాత్ మీద చిరు వ్యాపారస్తులకు సంబంధించి వారి జీవనోపాధికి ఇబ్బంది కలిగేలా చర్యలు తీసుకోవద్దని అధికారులకు సూచించారు.. అలాగే నాన్ వెజ్ మార్కెట్ పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రస్తుతానికి ఎవరికీ ఇబ్బంది కలగకుండా నిరుపేదలు జోలికి వెళ్లొద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ పాలనలో ఫుట్ పాత్ మీద వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారస్తులను, నిరుపేదలను ఇబ్బంది పెట్టిన పాపాన పోలేదని.. కానీ నేటి ప్రభుత్వం ఎవరిని బతకనివ్వడం లేదని రోడ్డు పక్కన అమ్ముకుంటున్న వారి పొట్ట కూడా కొట్టడం అన్యాయమని ..దయచేసి వారు బతుకు దెరువులను వారి పొట్టను కొట్టకుండా చూడాలని అధికారులకు తెలిపారు... నిర్దాక్షిణ్యంగా డబ్బాలు తొలగించడం వల్ల వారు కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు.. ఎట్టి పరిస్థితిలో వారి జోలికి వెళ్లొద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, జీహెచ్ ఏం సి అధికారులు పాల్గొన్నారు..

# శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉండరాదు





**ఎంపీడీవో, రాజ్ కిరణ్ రెడ్డి**


టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని గుజ్జ కుంట, సిద్దరామేశ్వర్ నగర్ గ్రామాల్లో భారీ వర్షాలకు కురుస్తున్న నేపథ్యంలో శిథిలావ్యవస్థకు చేరిన ఇండ్లలో ఉండరాదని ఎంపీడీవో , రాజ్ కిరణ్ రెడ్డి మండల ప్రజలకు సూచించారు. శనివారం బిక్కనూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన పర్యటించారు. శిథిలా వ్యవస్థకు చేరిన ఇండ్లల్లో ఉన్న వారిని ఖాళీ చేయించారు. ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో వారికి పునరావసం కల్పించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్జకుంట,గ్రామపంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, సిద్ధ రామేశ్వర్ నగర్ గ్రామ కార్యదర్శి అఖిలప్రియ, తదితరులున్నారు.

## శ్రీకృష్ణుని మహోన్నత వ్యక్తిత్వం, జీవన విధానం మనకు గొప్ప ప్రేరణిస్తాయి..

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కృష్ణాష్టమి పురస్కరించుకొని బాలానగర్ డివిజన్ ఇంద్రానగర్ లో శ్రీ నంద గోకుల యాదవ సంఘం ఆహ్వానం మేరకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. పిల్లలు గోపికలు, కృష్ణుని వేషధారణలో ఆటపాటలతో సందడి చేసారు. సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు వచ్చినా, కష్టసుఖాలను సమాభావంతో స్వీకరిస్తూ, అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణ పరమాత్ముని జీవితం మనకు అందిస్తుందని అన్నారు. కృష్ణతత్వం మానవుని మనసులో ఆత్మస్థైర్యం పెంపొందిస్తుందని ప్రేమ, త్యాగం, ధైర్యం, సహనం మానవజీవితంలో అంతర్భాగమై ఉన్నాయన్నారు ఆదర్శపుత్రుడు, సోదరుడు, మిత్రుడు, సంబంధ బాంధవ్యాలతో సంబంధం లేకుండా ఎల్లపుడూ ధర్మానికి అండగా నిలిచే ఆదర్శ సారథిగా భగవాన్ శ్రీ కృష్ణుడు జీవిత మార్గం ఆచరణీయం. శ్రీ కృష్ణుడు బోధించిన భగవద్గీత మానవాళికి మార్గదర్శకమని, కృష్ణాష్టమి పర్వదినం ప్రజల జీవితంలో ఆనందం, శాంతి నింపాలని శ్రీకృష్ణ భగవానుడిని కోరుకున్నామని తెలిపారు. యాదవ సంఘం అధ్యక్షులు నాగరాజు యాదవ్, ఉపాధ్యక్షులు మధు యాదవ్, కార్యదర్శి రాము యాదవ్, ట్రెజరర్ స్వామి యాదవ్, తిరుపతయ్య యాదవ్, సత్యం యాదవ్, మౌలాలి యాదవ్, శ్రీను యాదవ్, నరసింహ యాదవ్, నాగరాజు యాదవ్, ఈశ్వర్ యాదవ్, గణేష్ యాదవ్, మధు యాదవ్, భాస్కర్ యాదవ్, బాలకృష్ణ, యాదవ సంఘం సభ్యులు, మహిళలు, నాయకులు, స్థానిక వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కూకట్ పల్లి కమలప్రసన్న నగర్ కాలనీ లోని ఇస్కాన్ టెంపుల్ లో ఘనంగా నిర్వహించిన కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్యఅతిధిగా 124 ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులందరితో కలిసి అభిషేకాలు అర్చనలతో హరే రామ హరే కృష్ణ సంకీర్తనలతో స్వామి వారిని ప్రార్ధించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యశోదా శ్రీకృష్ణుని ఆశీర్వాదం ఎల్లవేళలా మనందరిపైన ఉండాలని కోరుకుంటూ, ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియచేసారు. కృష్ణాష్టమి పండుగను అత్యంత సుందరంగా, ఘనంగా నిర్వహించిన కూకట్పల్లి ఇస్కాన్ ఆలయ పెద్దలకు అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఇస్కాన్ టెంపుల్ ప్రెసిడెంట్ మహా శ్రీంగదాస్, జై శ్రీకృష్ణ ప్రభుజి, శ్రీవాణి మాతాజీ, భారతి మాతాజీ, అనిల్ ధీరజ్ ప్రభుజి, అచ్యుత ప్రభుజి, సునీల్ రాటి ప్రభుజి, సాధన భక్తి మాతాజీ, నరస్సింహులు, పోశెట్టిగౌడ్, రాములు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు...

TIMES OF VARTHA (17-08-2025)1_times of varha main (13-2).qxd 8/17/2025 6:26 AM Page 4



## కిరాయి పాలవుతున్న జీవితాలు..

# అప్పుల పాలవుతున్న యువత

● జీవితాలను నాశనం చేసుకుంటున్న యువ ప్రపంచం

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి ప్రతినిధి







యువత, "దందాలు" – "బిజినెస్"లు అంటూ ఎన్నో ఆశలతో వ్యాపారాలు మొదలుపెడుతున్నారు. కానీ పోటీ ప్రపంచంలో నిలవలేక, అప్పుల పాలై జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారు. ఎవరో ఒకరు వ్యాపారం చేసి కోట్లకు పడగలెత్తారనే వార్త విని, "కుక్కను చూసి నక్క వాత పెట్టుకున్నట్టు" తమ ఆస్తులను అమ్మి, పైసాపైసా పోగుచేసిన ధనాన్ని ఒకచోట పెట్టి వ్యాపారాలు మొదలుపెడుతున్నారు. కానీ వ్యాపారం మీద కనీస అవగాహన లేకపోవడంతో, ఒక్క నెల నుంచి ఒక సంవత్సరం లోపలే వ్యాపారాలు మూసుకుని అప్పుల పాలవుతున్నారు. ఎన్నో కోరికలు, ఆశలు, బాధ్యతల మధ్య సమయం కేటాయించలేక, యూట్యూబ్ వీడియోలు లేదా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చూసి, వాటి కంటెంట్ ఆధారంగా "బట్టల దుకాణం", "మధ్య తరహా పరిశ్రమలు", "చైన్ లింకు బిజినెస్"లు మొదలుపెట్టి, ముగ్గురు ముగ్గురిని కలుపుకుంటూ, ఇంటర్నెట్ మాయాజాలంలో జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులు పిల్లల ఆశలు నెరవేర్చాలనే ఉద్దేశంతో తమ వద్ద ఉన్న ఆస్తులు, పొదుపులు ఇచ్చేస్తున్నారు. కానీ కొత్తగా వ్యాపారంలోకి వచ్చే వారు, కనీ సం రూ.10,000 విలువ కూడా లేని కిరాయి షట్టర్లను రూ.30,000కి తీసుకుని, బంధువుల ముందు, స్నేహితుల ముందు ప్రతిష్ట కోసం వ్యాపారం మొదలు పెడుతున్నారు. సరిగ్గా వ్యాపారం నడపలేక, పాత వ్యాపారస్తులపైనా కిరాయి భారాన్ని మోపుతున్నారు. దీంతో కొత్తవారు మాత్రమే కాకుండా పాత వ్యాపారస్తులు కూడా అప్పుల్లో కూరుకుపోతున్నారు. "ఎదుటివాడు పోటీ ఇస్తున్నాడు" అనే కారణంతో ఒకరిపై ఒకరు పోటీ పడి, చెప్పాలి అంటే పుష్ప సినిమా రేంజ్ లో "తగ్గేదేలే" అన్న భావంతో మళ్లీ అప్పు చేసి, కిరాయి భారంలో మునిగిపోతున్నారు. చివరికి కిరాయి షట్టర్లు, ఇఎంఐలు, లోన్ యాప్‌ల వడ్డీలు ఇవన్నీ వారిని పూర్తిగా కుదేస్తున్నాయి.

అంతేకాకుండా, వ్యాపారాల సంఖ్య ఎక్కువ కావడంతో, ప్రజలు చిన్న వ్యాపారాలను వదిలి, షాపింగ్ మాల్స్, ఆన్‌లైన్ షాపింగ్ వైపు మొగ్గుతున్నారు. దీని వల్ల యువ వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా మంది యువకులు ప్రభుత్వ స్కీమ్‌లు, బ్యాంకు రుణాలు గురించి తెలియక బయట నుంచి అధిక వడ్డీతో అప్పులు తెచ్చుకుంటున్నారు. కొందరికి బ్యాంకు రుణాల గురించి తెలిసినా, అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించలేక ప్రైవేట్ ఫైనాన్సర్ల జాలిలో చిక్కిపోతున్నారు. కొత్తగా వ్యాపారం మొదలుపెట్టే వారు కనీసం రెండు సంవత్సరాలు ఆ రంగంలో ఎవరి దగ్గరైనా పని చేసి, అనుభవం సంపాదిస్తే మంచిది. లేకపోతే తమ వ్యాపా రంతో పాటు, పక్కవారి వ్యాపారాన్నీ దెబ్బతీసే పరిస్థితి వస్తుంది. ప్రభుత్వాలు కూడా యువతకు చిన్న వ్యాపారాలపై అవగాహన సదస్సులు నిర్వహించి, పెట్టుబడి ఎలా పెట్టాలో, స్కిల్ ప్రోగ్రామ్‌ల ద్వారా నైపుణ్యాన్ని పెంపొందించాలి. ఉద్యోగాల్లో ఉన్న వారినీ వ్యాపారాల వైపు ప్రోత్సహించి, విజయవంతమైన వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దితే, ఎంతోమంది గ్రామస్థాయి నుంచి ప్రపంచస్థాయికి ఎదిగే అవకాశం ఉంటుంది. దీనికి తగిన ప్రోత్సాహం అవసరం.

## ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డు గ్రహీత బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డికి ఘన సన్మానం..

### ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి



సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డికి జాతీయ స్థాయిలో భారత ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ ను ఆగస్ట్ 15 న గోల్కొండ కోటలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా, కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల మొక్కని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తనపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన మాట్లాడారు. ఎస్.ఐ నుండి ఏసీపీ వరకు అనేక హోదాలో అనేక ప్రాంతాలలో పనిచేసిన అనుభవంతో శాంతి భద్రతల కాపాడటం విషయంలో వెనకడుగు వేయలేదని అన్నారు. అలాగే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, సీనియర్ జర్నలిస్ట్ లు నర్సింగ్ రావు, యస్. రవికుమార్, ఎర్ర వీరన్న తదితరులు పాల్గొన్నారు..

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఏకధాటిగా కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (టిఎస్ఐసిసిసి )సమాచారం ప్రకారం, రాబోయే 3 గంటల్లో నిజామాబాద్ మీదుగా కొన్ని ప్రాంతాలలో ఉపరితల గాలులతో కూడిన మోస్తరు వర్షం పడే అవకాశం ఉందని తెలపడంతో రుద్రూర్ మండల అధికారులు తహసీల్దార్ తరబాయి, ఎంపీడీవో భీంరావు,ఎస్సై సాయన్న రుద్రూర్ మండలంలోని బోపాప్పూర్, అంబేమ్, సులేమాన్ ఫారం,పాటు పలు గ్రామాలను సందర్శించిన్న మండల అధికారులు గ్రామ అధికారులను అప్రమత్తం చేశారు గ్రామాల్లోని వర్షాల వల్ల కలిగే నష్టాలను ఎప్పటికప్పుడు సమాచారం అందించాల్సిందిగా గ్రామ స్థాయి అధికారులను ఆదేశించారు. రుద్రూర్ ప్రజలు ఎవరు కూడా వాగులు కాలువలు చెరువుల్లోకి చేపలు పట్టేందుకు వెళ్లనీయవద్దని. ఎవరివైనా పాత ఇల్లు కూలిపోయే దశలో ఉంటే అప్రమత్తంగా ఉండి మండల అధికారులకు సమాచారం ఇవ్వవాలని 8712659876, 7382609767 పునరావాస కేంద్రంలో ఉండగలరని కోరారు. విద్యుత్ తీగలు ఎక్కడైనా తెగి ఉంటే వెంటనే విద్యుత్‌అధికారులకు తెలియజేయాలన్నారు. రానున్న రెండు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు.

## అనాధ వృద్ధున్ని అక్కున చేర్చుకున్న కల్వరి కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఎలాంటి ఆదరణ లేకుండా నిస్సహాయ స్థితిలో రోడ్డుపై ఉంటున్న అనాధ వృద్ధుడిని డాక్టర్ ములుకాల కుమార్ (కల్వరి కుమార్) ఆశ్రయం కల్పించి, అక్కున చేర్చుకున్నారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహెగాం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇట్యాల, బోడేపల్లి సమీపంలో గత కొన్ని రోజులుగా అనాధ వృద్ధుడు(75) రోడ్డుపై నడవలేని నిస్సహాస్థితిలో ఉండగా స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న దహెగాం ఎస్ఐ విక్రమ్ తన సిబ్బందితో కలిసి వృద్ధుని వివరాలు సేకరించే ప్రయత్నం చేయగా, ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో ఆయన ఈ విషయాన్ని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ దృష్టికి తీసుకువెళ్లగా, ఎస్పీ కాంతిలాల్ పాటిల్, కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం, సిఐ కుమారస్వామి ల ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కల్వరి యువశక్తి అనాధ ఆశ్రమం, వృద్ధుల మానసిక వికలాంగుల ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ములుకాల కుమార్ (కల్వరి కుమార్) కు సమాచారం అందించి, ఆ వృద్ధుడిని పోలీస్ కానిస్టేబుల్ మహేష్ సహాయంతో కల్వరి యువశక్తి అనాధ ఆశ్రమానికి తీసుకువచ్చి, చేర్చారు. నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధున్ని కల్వరి యువశక్తి అనాధ ఆశ్రమం అక్కున చేర్చుకొని, ఆశ్రయం కల్పించింది.

## భారీ వర్షానికి నీట మునిగిన పలు కాలనీలు

### స్పందించని సింగరేణి అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



శుక్రవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షం కారణంగా పట్టణంలోని పలు కాలనీలు నీట మునగాయి. ప్రధానంగా పట్టణంలోని రెండవ జోన్ భాగ్యనగర్ కాలనీలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సింగరేణి కాలనీలైన ఒకటి, రెండవ జోన్ లలోని ప్రధాన కాలువలో మట్టి, చెట్లు పేరుకు పోగా వాటిని తొలగించడంలో సింగరేణి అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ప్రధాన కాలనీలకు వెళ్లే రహదారుల్లో చిన్న చిన్న కల్వర్టు ఉండటం, భాగ్యనగర్ కాలనీ వెళ్లే ప్రధాన రహదారి వద్ద కల్వర్టు నిర్మించకపోవడం తదితర కారణాల వలన భారీగా నీరు ఇండ్లలోకి చేరాయని స్థానికులు తెలిపారు. వెంటనే మున్సిపల్ కమిషన్ తుంగపిండి రాజలింగు కు సమాచారం అందించగా, ఆయన కాలనీలో పర్యటించి, సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ కు స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కానీ సింగరేణి అధికారులు కనీసం కాలనీలో పర్యటించకపోవడం, సమస్య తెలుసుకోకవడం వారి నిర్లక్ష్యానికి నిలువుటద్దమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణి ఏరియా జిఎం స్పందించి, వరద సమస్యలు పరిష్కరించి, ఇళ్లలోకి నీరు రావడం నిర్మూలించాలని కోరారు.

## భారీ వర్షంతో జనజీవనం అతలాకుతలం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





శుక్రవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షంతో పట్టణంలోని పట్టణం, మండలంలోని జనజీవనం అతలాకుతులమైంది. ప్రజల ఆవాసాలు, కాలీనీలు, రహదారులు అన్ని చెరువును తలపించేలా ఉన్నాయి. పలు ప్రాంతాల్లో భారీగా వరద నీరు, డ్రైనేజీ నీరు సమీపంలోకి ఇళ్లల్లోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పట్టణ మండలంలోని పలు కాలువలు వాగులు పొంగి పొర్లుతూ సమీప నివాసాల్లోకి వరద నీరు చేరింది. దీంతో పలు ఇల్లులు భారీ వర్షానికి నేల మట్టమయ్యాయి. పలు ప్రాంతాల్లో ప్రభుత్వ యంత్రాంగం పర్యటించి, సహాయక చర్యలు చేపట్టారు. పట్టణంలో రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షం కారణంగా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ఏరియాలో రెండు ఇల్లు, సీఎస్పి రోడ్డులో ఒక ఇల్లు, విద్యానగర్ లో మరొక ఇంటి ప్రహరీ గోడ కూలిపోవడంతో వాటి శిధిలాలు వల్ల కూడుకుపోయిన డ్రైనేజీలను త్వరితగతిన మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో తొలగించారు. అదేవిధంగా పట్టణంలోని కార్మెల్ డిగ్రీ కళాశాల ముందు ఓవర్ ఫ్లో లో అవుతున్న వర్షం నీరు రోడ్డుపై చేరి, సమీపంలో ఉన్న సింగరేణి క్వార్టర్ లోకి వరద నీరు ప్రవేశించడంతో జెసిబి సహాయంతో నీటి ప్రవాహాన్ని సమీపంలో ఉన్న పెద్ద డ్రైనేజీకి మళ్లించారు. అదేవిధంగా స్టేషన్ రోడ్డు వైపు గల భాగ్యనగర్ కాలనీలో వరద నీరు ఇల్లల్లోకి చేరి, ప్రజలు ఇబ్బంది పడుతుండగా భాగ్యనగర్ కాలనీని ప్రభుత్వ అధికారులు సందర్శించి, సహాయక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, మున్సిపల్ రెవెన్యూ అధికారి పీ కృష్ణ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ ఈ వసంత్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎంఏ సమీర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, సంబంధిత వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాన్సువాడలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ



బాన్సువాడ పట్టణంలో సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ జరిగింది. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన 69 మంది లబ్ధిదారులకు రూ.26.43 లక్షల విలువైన చెక్కులను శనివారం ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి తన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు. మండలాల వారీగా లబ్ధిదారుల వివరాలను ఎమ్మెల్యే వెల్లడించారు. బాన్సువాడ గ్రామీణ మండలంలో 23 మందికి రూ.7.11 లక్షలు, మున్సిపాలిటీ పరిధిలో 10 మందికి రూ.3.24 లక్షలు, బీర్కూర్‌లో 5 మందికి రూ.1.56 లక్షలు, నసురుల్లాబాద్‌లో 10 మందికి రూ.3.39 లక్షలు, మొస్రాలో 3 మందికి రూ.72 వేలు, చందూరులో 4 మందికి రూ.1.22 లక్షలు, వర్నిలో 5 మందికి రూ.6.25 లక్షలు, రుద్రూర్‌లో 4 మందికి రూ.1.44 లక్షలు, కోటగిరిలో 2 మందికి రూ.46 వేలు, పోతంగల్ మండలంలో 3 మందికి రూ.1.04 లక్షలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యేపై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ఫైర్

### రాజగోపాల్ రెడ్డి స్వలాభం కోసమే రాజకీయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే లిలికూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిలిలి విరుచుకుపడ్డారు. రాజగోపాల్ రెడ్డి 12 ఏళ్లుగా ప్రజాప్రతినిధి. కానీ మునుగోడు నియోజకవర్గానికి ఒక్క అభివృద్ధి పనీ చేయలేదు. ఎంపీగా ఉన్నప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉండి కూడా నిధులు రాబట్టలేకపోయారని దుయ్యబట్టారు.

### "మంత్రి పదవి ఇస్తామని ఎల్బీనగర్ నుంచి పోటీ చెయ్యలేదా?"

"ఎల్బీనగర్ నుంచి పోటీ చేస్తే మంత్రి పదవి ఇస్తామని చెప్పినా, మునుగోడు నుంచే పోటీ చేశారు. ఇప్పుడు మంత్రి పదవి ఇవ్వకపోతే ప్రజల కొడుకు మంత్రి పదవి అంటున్నారు. మంత్రి పదవి ఉంటేనే అభివృద్ధి సాధ్యమా? నేను ఎమ్మెల్యేగా వందల కోట్లతో అభివృద్ధి చేశాను" అని ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్నా ఒక్క మంత్రిని కూడా కలిసే ప్రయత్నం చేయలేదు. అభివృద్ధి నిధులు కోరలేదేంటి? నియోజకవర్గం కన్నా మీ పదవే ముఖ్యమా?" అని ప్రశ్నించారు.
రెవెన్యూ డివిజన్లు, మున్సిపాలిటీలు, సబ్‌స్టేషన్లు, రింగురోడ్డులు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు– ఇవన్నీ కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులే. కంటి వెలుగు శిబిరాలతో వేల మందికి చికిత్స అందింది" అని కూసుకుంట్ల గుర్తు చేశారు.



### 'మళ్లీ బీజేపీలో చేరే ఛాన్స్'

రాజగోపాల్ రెడ్డి మళ్లీ బీజేపీలో చేరే అవకాశముంది. ఉప ఎన్నిక తెచ్చినా తెస్తారు. కానీ ఇప్పటికైనా ప్రజల సేవ కోసం కృషి చేయాలిని విజ్ఞప్తి చేశారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం, 17-08-2025
5

# అభివృద్ధి చేస్తూ మనసు గెలుచుకుంటున్న జ్ఞానప్రకాశ్ రెడ్డి

- అధికారులు చేయలేని అభివృద్ధిని చేసి చూపెడుతున్న సామాన్యుడు
- కొత్త నాయకున్ని కోరుకుంటున్న యువతరం
- ఫౌండేషన్ ద్వారా పలు సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న వ్యక్తి
- శరవేగంగా మారుతున్న భిక్కనూర్ రాజకీయాలు
- అభివృద్ధితో ప్రజాదరణ గడిస్తున్న ప్రవాస భారతీయుడు జ్ఞానప్రకాశ్‌రెడ్డి





**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

అన్ని రకాల వసతులు ఉండి కూడా మండల కేంద్రం అభివృద్ధికి నోచుకోకుండా ఆమడ దూరం నిలిచింది. ఎన్నో ప్రాముఖ్యతను ఉన్న మండల కేంద్రానికి అటు స్వయంభు సిద్ధ రామేశ్వర ఆలయం చుట్టూ కంపెనీలు కూతవేటు దూరంలో రైల్వే స్టేషన్ నేషనల్ హైవేకు ఆనుకొని ఉన్న పట్టణం చుట్టూ కంపెనీలు అన్నీ ఉన్నా కానీ అభివృద్ధి మాత్రమే ఇప్పటికీ అన్ని రకాల బస్సుల సర్వీసులు లేక పట్టణం వెలవెలబోతుంది వీటిని అన్నింటిని గమనించిన ప్రవాస భారతీయుడు తన, మాతృమూర్తి పేరుమీద ఫౌండేషన్ స్థాపించి పలు రకాల అభివృద్ధి పనులు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. తన గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చి యువతరాన్ని కలుపుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఎన్నో ఏళ్లుగా అందు బాటులో లేనటువంటి బిక్కనూర్ బస్టాండ్ ని ఆదర్శంగా తీర్చిదిద్ది రంగులు వేయించి ప్రయాణికులు కూర్చోవడానికి బల్లలు వేయించి అన్ని రకాల వస్తువులు కల్పించి బిక్కనూర్ బస్టాండ్ ని అందరికీ అవసరమయ్యే రీతిలో తీర్చిదిద్దాడు. సమస్య ఇక్కడ ఉన్న తను ఉన్నానంటూ తనకు తోచిన రీతిలో సహాయం చేస్తూ ముందుకు వెళుతున్నాడు. అందర్నీ కలుపుకుంటూ తన ఫౌండేషన్( కౌసల్య దేవి ఫౌండేషన్ ) ద్వారా జనాలకు కావాల్సిన అవసరాలను తీరుస్తున్నాడు. తన అభివృద్ధి కార్యక్రమాలలో ఇటు యువతరాన్ని అందర్నీ మెప్పిస్తూ పేరు తెచ్చుకుంటున్నారు. పాత హరిజనవాడలో కౌసల్య ఫౌండేషన్ ద్వారా అక్కడ ఉన్న ప్రజలకు గణపతి షెడ్డు నిర్మించి ఇవ్వడం జరిగింది. పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నటువంటి భిక్కనూర్ బస్టాండ్ని రంగులు వేయించడం ప్లాట్ఫారం మరమ్మతులు చేయించడం మొక్కలు నాటడం బస్టాండ్లో మొరం పోయించడం చేసి ప్రస్తుతం బస్టాండును అందుబాటులోకి తెచ్చారు. గిద్ద హరిజనవాడ వెళ్లే దారిలో రాత్రిపూట వెళ్లడానికి బ్రిడ్జి మార్గంలో లైట్ వసతి లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడటానికి గమనించిన అతను బ్రిడ్జి దగ్గర లైట్ ఫౌండేషన్ ద్వారా ఇచ్చి ప్రజలకు రాత్రిపూట తిరగడానికి స్వేచ్ఛ కల్పించారు. మరి ముఖ్యంగా బిక్కనూర్ కి తలమానికంగా ఉన్నటువంటి స్వయంభూషిద్ధరామేశ్వర ఆలయానికి బైపాస్ రోడ్డు నుంచి మట్టి రోడ్డు సరైన విధంగా లేకపోవడంతో ఎక్కువగా వాడకంలో లేదు ఇట్టి విషయాన్ని గమనించిన ఇతను దాదాపు 230 ట్రాక్టర్ల మొరంతో రోడ్డును వేయించి భక్తులు వెళ్లడానికి మార్గాన్ని సుగమం చేశారు.



అటు ఎల్లమ్మ గుడి పెద్దమ్మ గుడి సిద్దరామేశ్వర గుడికి ఈ రోడ్డు అందుబాటులోకి వచ్చింది అన్ని రకాల సేవలు చేస్తూ ముందుకు వెళుతూ ఆదర్శంగా నిలుస్తూ ఉన్నారు. కౌసల్య దేవి ఫౌండేషన్ ద్వారా కేవలం సమాజసేవే కాకుండా ,యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులుగా పదవి చేపట్టి డివిజన్ పరిధిలో ఉన్నటువంటి ప్రజల సమస్యలను రాష్ట్రస్థాయిలో అధికారుల వద్దకు తీసుకెళ్తానని ముందుకు వచ్చారు. ఇన్ని రకాల సేవలు చేస్తున్న ప్రవాస భారతీయుణ్ణి తమ నాయకునిగా ఊహించుకుంటూ ప్రజలు వచ్చే ఎన్నికల్లో తమ ప్రతినిధిగా ముందుకు పంపాలని ఆలోచన చేస్తున్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజలకు కావాల్సింది ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటిని తీరుస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వ్యక్తిని ప్రజలు ఎల్లప్పుడూ కూడా ప్రేమిస్తారు. భిక్కనూర్ ప్రజలకు ఇంతగా సహాయ సహకారాలు అందిస్తున్న జ్ఞాన ప్రకాష్ రెడ్డిని కౌసల్యాదేవి ఫౌండేషన్ పేరుతో కేవలం సోషల్ సర్వీస్ చేస్తూ ముందుకు వెళ్తారా లేక ప్రత్యక్ష ఎన్నికల్లో ముందుకు వచ్చి ప్రజలకు ప్రాతినిథ్యం వహిస్తారా వేచి చూడాలి. కొందరు ప్రజల అభిప్రాయాల మేరకు ,టైమ్స్ ఆఫ్ వార్త పత్రిక, సర్వే నిర్వహించింది ఆ సర్వేలో జ్ఞానప్రకాశరెడ్డిని ప్రత్యక్ష రాజకీయాల్లో ముందుకు తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నామని ఇలాంటి నాయకుడు కచ్చితంగా ఉండాలని కొందరు ప్రజలు కోరుకున్నారు. మరి వారికి కోరిక మేరకు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తారా లేక సేవా భావంతో ఇలాగే ముందుకు సాగుతారా తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా బిక్కనూర్ మండల కేంద్రం ఎన్నికలు ఈసారి నువ్వా నేనా అన్నట్టుగా సాగేలా ఉన్నాయి. అటు రాజకీయ ఉద్దండులు అనుభవం ఉన్నటువంటి నాయకులు ఉన్నారు అలాగే ఈసారి ఎన్నికలలో పోటీ చేయడానికి యువకులు ఎంతో ఇష్టంతో ముందుకు కదులుతున్నారు అలాంటి సమయంలో జ్ఞాన ప్రకాశ రెడ్డి లాంటి ప్రవాస భారతీయులు ముందుకు రావడం అభివృద్ధి పనులు చేస్తూ ముందుకు వెళ్లడం అందరితో కలిసి పోవడం ఈ ఎలక్షన్లను మరింత రసవత్తరంగా మార్చనుంది అని విశ్లేషిస్తున్నారు.



# దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారుల పనులు నీటి ప్రవాహం తగ్గిన తర్వాత చేపట్టి, పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని కోటపల్లి మండలం ఎదులబంధం గ్రామపంచాయతీలో తుంతుంగ వాగు సమీపంలో గల చెరువు పక్కన పాక్షికంగా దెబ్బతిన్న ఆర్ అండ్ బి రోడ్డును మండల తహశీల్దార్ రాఘవేందర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి పరిశీలించి, నీరు తగ్గిన తరువాత పైపులు వేసి, తాత్కాలిక మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు మూడు రోజుల పాటు భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలు, వాగులు, లోతట్టు ప్రాంతాలలో అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రాజెక్టులు, ఉధృతంగా ప్రవహించే నదులు, వాగుల వద్దకు ఎవరు వెళ్లకూడదని, పోలీసు శాఖ అధికారులు బందోబస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసర సమయాలలో మాత్రమే ప్రజలు బయటకు రావాలని తెలిపారు. తక్షణ సహాయం, పునరావాస కేంద్రాల సమాచారం, ఇతర వివరాల కొరకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నెంబర్ ఏర్పాటు చేసి, 24 గంటలు తక్షణ సహాయం సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని, జిల్లాలో వరద, ఘటనల సమాచారం ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కు అందించాలని సూచించారు. వర్షాలు ఆగిన తర్వాత దెబ్బతిన్న రోడ్డు ప్రాంతంలో కల్వర్టు మంజూరు చేసి, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజపేయి స్ఫూర్తితో దేశానికి సేవ చేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



దేశ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి స్ఫూర్తితో నేటి యువత దేశానికి సేవ చేయాలని బిజెపి పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, వాజపేయి చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశానికి వాజపేయి చేసిన సేవలను కొనియాడారు. దేశ ప్రధానిగా అటల్ బిహారీ వాజపేయి దేశం కోసం, దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని, గొప్ప గొప్ప ఆర్థిక సంస్కరణ ప్రవేశపెట్టారని తెలిపారు. ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. పొక్రాన్ అణు పరీక్షలు వాజపేయి కాలంలోనే విజయవంతంగా నిర్వహించారని గుర్తు చేశారు. దేశంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఉండాలని గ్రామీణ్ సడక్ యోజనతో దేశంలోని అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం ఏర్పాటు చేశారని తెలిపారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వ ఆయన ఎన్నో గౌరవ పురస్కారాలతో సత్కరించిందని, ముఖ్యంగా 1992లో పద్మవిభూషణ్, 2017 భారతరత్న పురస్కాలతో ఆయన సత్కరించారని వివరించారు. వాజపేయి హయాంలోనే పాకిస్తాన్ పై కార్గిల్ యుద్ధం విజయవంతంగా పూర్తి చేశామన్నారు. అదేవిధంగా పాకిస్తాన్ భారతదేశం రెండు స్నేహపూర్వకంగా ఉండాలని లాహోర్ బస్సు యాత్రను ప్రారంభించారని తెలిపారు. ప్రతిపక్షంలోని సభ్యులు సైతం వాజపేయి ని అభినందించారని, ఆయన అందరితో కలిసి ఉండటం వలన ఆయనకు అజాతశత్రువు అని కొనియాడాతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డివి దీక్షితులు, మల్యాల రాజమల్లు, నాయకులు కర్రావుల వినయ్, ఓదెలు, శనిగారపు శ్రీనివాస్, దుర్గం సత్యంబాబు, పోచంపల్లి శేఖర్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# ఉత్తమ డిఆర్పి గా ప్రశంస పత్రం అందుకున్న బండ శాంకరి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని కాసీపేట మండల డిఆర్పి గా విధులు నిర్వహిస్తున్న బండ శాంకరి ఉత్తమ డిఆర్పి గా ఎన్నికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ బి జనక్ ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. జిల్లాలోని కాసీపేట మండలాన్ని 100 రోజుల్లో 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దేందుకు గాను విశేష కృషి చేసినందుకుగాను జిల్లా వయోజన విద్యాశాఖ ద్వారా ఈ అవార్డుకు ఆమె ఎంపికయ్యారు. ఉత్తమ డిఆర్పి గా ఎంపికైన బండ శాంకరి ని పలువురు అభినందించారు. ఈసందర్భంగా బండ శాంకరి మాట్లాడుతూ, కాసీపేట మండలాన్ని వంద శాతం అక్షరాస్యత మండలంగా తీర్చి దిద్దేందుకు సహకరించిన జిల్లా వయోజన విద్యాశాఖ జిల్లా అధికారి అజ్మీరా పురుషోత్తమ్ నాయక్ కి, కాసీపేట మండల అధికారులకు, వాలంటీర్ లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడిని మెడికల్ ఇన్ వ్యాలిడేషన్ చేయాలి

**నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలి**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



సింగరేణిలో మూప్పై సంవత్సరాలు పని చేసే ప్రతి కార్మికునికి ఏదో ఒక జబ్బు ఉంటుందని, కారుణ్య నియమకాల పేరుతో మెడికల్ ఇన్ వ్యాలిడేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడిని మెడికల్ ఇన్ వ్యాలిడేషన్ చేయాలని సింగరేణి ఇంజనీరింగ్ అండ్ మైనర్స్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గతంలో సింగరేణి కార్మికుడు రెండు సంవత్సరాల ముందుగా దిగిపోయి, తన కుమారునికి వారసత్వంగా ఎటువంటి మెడికల్ ఇన్ వ్యాలిడేషన్ లేకుండా ఉద్యోగం ఇచ్చే వెసులుబాటు ఉండేదని, సింగరేణిలో అన్ని యూనియన్లకు మాట్లాడే అవకాశం ఉన్నన్ని రోజులు ఆ ప్రక్రియ సజావుగా సాగిందని గుర్తు చేశారు ఎప్పుడైతే సింగరేణిలో ఎన్నికలు ప్రారంభమయ్యాయో అప్పటినుండి వారసత్వ ఉద్యోగాలు నిలిచిపోయారన్నారు. అప్పటి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల వల్లనే ఆనాడు వారసత్య ఉద్యోగాలు అటుకేక్కాయని ఆరోపించారు. 1998 నుండి 2018 వరకు 20 ఏళ్లు సింగరేణిలో కొడుకులకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. మరలా 2018 నుండి కారుణ్య నియామకాల పేరుతో మెడికల్ ఇన్ వ్యాలిడేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ 2024 వరకు నిరాకంగా సాగిందని తెలిపారు. 2025 నుండి సరిగ్గా మెడికల్ బోర్డ్ నిర్వహించడం లేదని ఆరోపించారు. గతంలో లాగా నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించి, 95 శాతం కార్మికులను మెడికల్ ఇన్ వ్యాలిడేషన్ చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డులో 5,10 శాతం మెడికల్ ఇన్ వ్యాలిడేషన్ చేయడం అంటే అది పూర్తిగా యాజమాన్యం, ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. మెడికల్ బోర్డులో డబ్బులు తీసుకుంటున్నారని విజిలెన్స్ పేరుతో ఆరు నెలల నుండి మెడికల్ బోర్డు నిర్వహించడం నిలిపివేయడం దారుణమని తెలిపారు. లంచం తీసుకున్న వారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కానీ ఆ పేరుతో కార్మికులకు ఇబ్బందులు గురి చేయడం సరికాదని తెలిపారు. గతంలో 1998 ముందు ఇచ్చినట్టుగా అన్ని ఏరియా ఆసుపత్రిలలో మెడికల్ బోర్డు నిర్వహిస్తే, ఎలాంటి లంచాలు ఉండవని సూచించారు. కారుణ్య నియామకాల పేరుతో అందరిని మెడికల్ ఇన్ వ్యాలిడేషన్ చేయాలని, లేని పక్షంలో కలిసొచ్చే అన్ని సంఘాలను కలుపుకొని, సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెల్ది సుదర్శన్, బోనాల శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, చొప్పరి రామస్వామి లు పాల్గొన్నారు.

# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



వాతావరణ శాఖ సూచన, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజారక్షణ విషయంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి, ప్రాజెక్టులో నీటిమట్టం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రానున్న 24 నుండి 36 గంటలు భారీ నుండి అతి భారీ వర్ష సూచన ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శనివారం మంచిర్యాల జిల్లాలో రెడ్ అలర్ట్, ఆదివారం ఆరెంజ్ అలర్ట్ ఉందని, ప్రజారక్షణ దిశగా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతుందని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం 15.6 టిఎంసి ల నీరు ఉందని, ఎస్ఆర్ఎస్పి, కడెం ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో పెరుగుతుందని, ప్రాజెక్టులో 17 టిఎంసి నీటిమట్టం దాటితే ప్రజలకు ప్రమాద హెచ్చరికలు జారీ చేసి, నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. టామ్ టామ్ ద్వారా నది పరివాహక ప్రాంతాల వద్దకు వెళ్లకుండా, వాగు, నది దాటకూడదని ప్రజలకు తెలియపరచడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాసం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివసించే వారిని వెంటనే తరలించాలని, వాగులు, నదులు ఉధృతంగా ప్రవహించే సమయంలో ప్రజలను, వాహనదారులను అటువైపుగా వెళ్లకుండా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రహదారులు, కల్వర్టులు దెబ్బతింటే ఆ ప్రాంతంలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, వైద్య సిబ్బంది వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకుండా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736- 250501 ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. జిల్లాలో 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, రక్షణ పరికరాలతో తక్షణ సహాయం కోసం సిద్ధంగా ఉన్నామన్నారు. లో లెవెల్ కాజ్ వేల వద్ద ప్రజలు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి అప్రమత్తత చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (17-08-2025)1_times of varha main (13-2).qxd 8/17/2025 6:26 AM Page 6



# వర్షానికి కూలిన ఇల్లు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

భారీ వర్షానికి పట్టణంలోని మూడవ జోన్ కు చెందిన తాటిపాముల దుర్గ ఇల్లు కూలిపోయింది. నిరుపేద కుటుంబానికి చెందిన దుర్గ నివాసం శనివారం కురిసిన భారీ వర్షానికి కూలిపోవడంతో, ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, దుర్గ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. వెంటనే విషయాన్ని మండల తహశీల్దార్ సతీష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇస్తూ, రెవెన్యూ సిబ్బందిని తో దుర్గ ఇంటికి సందర్శించి, వివరాలు సేకరించారు.





## షాప్ లో చేరిన వరద నీరు

శనివారం కురిసిన భారీ వర్షానికి పట్టణంలోనే మార్కెట్ ప్రాంతానికి చెందిన కొత్తపల్లి తిరుపతి కీ సంబంధించిన ఎలక్ట్రికల్ రిపేర్ షాప్ లోకి భారీగా వరద నీరు, డ్రైనేజీ నీరు చేరడంతో ఎలక్ట్రికల్ సామాగ్రి తడిచి, ఆర్థిక నష్టం వాటిల్లింది. బాధితుడు తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం, మున్సిపల్, సింగరేణి సివిల్ అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా దుకాణం సమీపంలో నిర్మించిన కాలువ నిర్మాణం సరిగ్గా లేకపోవడంతో వర్షపు నీరు తన దుకాణంతో పాటు సమీపంలోని సింగరేణి కార్మిక క్వార్టర్లు, ఇతర దుకాణంలోకి వెళ్లడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కొంతమంది మున్సిపల్ డ్రైనేజీ కాల్వపై నిర్మాణాలు చేపట్టిన మున్సిపల్ అధికారులు ఆ నిర్మాణాలు తొలగించకపోవడంతో కాలువ జామై, మార్కెట్ ఏరియా నుండి వచ్చే వర్షపు తమ దుకాణాలతో పాటు సమీప క్వార్టర్లకు ప్రవేశిస్తున్నాయని తెలిపారు. మున్సిపల్, సింగరేణి అధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలు తొలగించి, కాల్వపై నిర్మాణాన్ని సారి చేసి, సమస్యను పరిష్కరించాలని, ఆర్థిక నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## బాధితులను ఆదుకోవాలి.....మంత్రి వివేక్

భారీ వర్షాల నేపథ్యంలో బాధితులకు అండగా ఉండి ఆదుకోవాల్సిందిగా తహసిల్దార్ సతీష్ కుమార్ ను, ప్రభుత్వ అధికారులను స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర కార్మిక గనుల ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

# వరద ప్రభావిత పరిస్థితులను పరిశీలించిన మంచిర్యాల డిసిపి భాస్కర్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ స్థానిక పోలీస్ అధికారులతో కలిసి శనివారం జిల్లాలోని పలు వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ఈసందర్భంగా మంచిర్యాల లోని రాళ్లవాగు, మంచిర్యాల, లక్షెట్టిపేట్ పరిధిలోనీ గంపలపల్లి, కొమ్ముగూడెం తదితర గోదావరి నది పరివాహక ప్రాంతాలు, జిల్లాలోని పలు చెరువులు, వాగు లు, వంతెనలు, ప్రధాన రహదారులను సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు. ఈసందర్భంగా ఏ భాస్కర్ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ, ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాలతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు, వంతెనలు నీటిమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగు లు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదని సూచించారు. వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, జాగ్రత్తలు పాటించాలని, అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్కు కాల్ చేయ వచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, లక్షెట్టిపేట్ సిఐ రమణమూర్తి , ఎస్ఐ సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.



జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాల సూచన ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, త్రాగు నీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 9, 12, 13 వార్డులలో పర్యటించి, వార్డులలో చేరిన వర్షపు నీటి స్థితిని పరిశీలించి, కొత్త కొమ్ముగూడెం గ్రామంలోని చెరువు నీటి నిల్వ పరిస్థితిని మండల తహశీల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన ప్రకారం మంచిర్యాల జిల్లాలో శనివారం రెడ్ అలర్ట్, ఆదివారం ఆరెంజ్ అలర్ట్ ఉన్నందున ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలోని కాజ్ వేలు, వాగులు, నదుల వద్దకు ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారుల సమన్వయంతో బందోబస్తు ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సరఫరా చేయడంతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. నివాస ప్రాంతాలలో నీటి విలువలు లేకుండా తొలగించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. జిల్లాలో వరదలకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కొనేందుకు 3 ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, జిల్లా అధికారులతో సిద్ధంగా ఉన్నామని, ప్రజల రక్షణకు కావలసిన పరికరాలు అందుబాటులో ఉంచడం జరిగిందని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ తో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి, రిజిస్టర్లు పరిశీలించి, ప్రజల తక్షణ సహాయం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉండి బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాలేజీ ఫస్ట్ ర్యాంక్ సాధించిన లెనినా

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మధిర మండలం వంగవీడు గ్రామానికి చెందిన లిలిఇరుగు లెనినాలి రిపోర్టర్ ఇరుగు కవిత పుల్లారావు కుమార్తె ప్రతిభ కనబర్చింది. మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల కళాశాల, ముసలిమడుగులో ఇంటర్ బైపీసీ చదువుతున్న లెనినా, గత సంవత్సరం జరిగిన ఫస్ట్ ఇయర్ ఫలితాలలో కాలేజీ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా షీల్డ్ స్వీకరించింది. ఈ సందర్భంగా లెక్చరర్లు, తోటి విద్యార్థినులు, తల్లిదండ్రులు ఆమెను అభినందించారు.

# ఎస్సై కి అభినందనలు తెలిపిన గ్రామస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



బోనకల్ మండలం గోవింద పురం ధరంపురి పుల్లయ్య అనే రైతు ట్రాక్టర్ ట్రక్కు చోరికి గురైంది. వివరాలలోకి వెళితే ఆంధ్ర ప్రాంతం వత్సవాయి మండలం డాబా పల్లీ కి చెందిన యువకుడు సుమారు రాత్రి 1 గంట సమయం లో ట్రాక్టర్ ట్రక్కు ను తీసుకొని వెళ్తున్న సందర్భం లో స్థానికులు గోవిందపురం గ్రామానికి చెందిన గ్రామస్తులు గమనించి ఆ సమయంలో ట్రాక్టర్ దగ్గర ఉన్నది ఎవరు అని అనుమంచి రైతుకు తెలియజేయగా,రైతు గ్రామస్తులతో కలిసి ట్రాక్టర్ ను వెంబడిస్తూ పోలీస్లకు సమాచారం అందించగా అలెర్ట్ అయిన చింతకాని ఎస్ ఐ నాగులు మీరా తన సిబ్బంది తో కలసి వెంబడించే క్రమంలో ట్రక్కు బోల్తా పడింది. స్వల్ప గాయాలతో దొంగ క్రింద పడిపోయినాడు. పట్టుకొని చింతకాని పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఎస్ఐనీ అభినందించారు.

# భారీ వర్షాలకు డ్రైనేజీలో కూరుకుపోయిన లారీ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసూర్లాబాద్ మండల కేంద్రంలో జాతీయ హైవే 765 పనులు జరుగుతున్నప్పటికీ హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అదుపుతప్పి ఒక లారీ డ్రైనేజీలో కూరుకు పోయింది. ఈ ప్రమాదం జరిగిన తర్వాత హైవే రోడ్డు నిర్మాణం సిబ్బంది హడావుడిగా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంట్రాక్టర్ పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సాయం

## ఈవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ యర్కచర్ల శివకుమార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలో గత నెల 30 వ తేదీన మరణించిన తడకమళ్ళ పెద్ద వెంకన్న,రాములమ్మ లు మరణించారు. అనాథలైన వారి పిల్లల విషయం సోషల్ మీడియాలో చూసి చలించిపోయి పిల్లలకి చేయూతను అందించడం కోసం ఎర్కచర్ల శివకుమార్ వారికి ఆర్థిక సాహయం పదివేల రూపాయలు అందించడం జరిగింది. పెద్ద కూతురు తడకమల్ల ఉమకి జిఎన్ఎమ్ చేయడం కోసం కాలేజీలో మాట్లాడుతానని హామీ ఇవ్వడం జరిగింది. స్థానిక ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి వారిని దత్తత తీసుకోవాలని శివ కుమార్హకోరారు. ఈ కార్యక్రమంలో ఖాందాన్ మీడియా సతీష్ మందుల, రాజు, గోపి, కార్తీక్ ,కొండగడుపుల నవీన్, మరికంటి.అశోక్, బొంకురి జలంధర్, బొంకూరి రమేష్, మల్లెపాక సురేష్, తడకమల్ల నరేష్, బొంకూరి రవి, కాసర్ల రాజశేఖర్, బొజ్జ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ ఎంపీకి కాసుల బాలరాజు శుభాకాంక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

జహీరాబాద్ ఎంపీ లిలిసురేష్ షెట్కర్లిలి పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగేష్ షెట్కర్ను కూడా కలుసుకున్నారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేఖ్, జిల్లా యువజన అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి తదితరులున్నారు.

# బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

"గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలోని ఎరుకల గల్లి, బోయవాడలో నీట మునిగిన గృహాలను శుక్రవారం మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సందర్శించారు. బాధిత కుటుంబాలు బింగి సుజాత, గంగారాం, పెంట గంగామణి, లింగమణి, పెంట అనుజ, బెంగి ఎల్లవ్వలకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు షేక్ నిసార్, ఇందూర్ కార్తీక్, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# నిజం సాగర్ డ్యామ్‌ను పరిశీలించిన కాసుల బాలరాజు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు శనివారం నిజాంసాగర్ డ్యాం ను సందర్శించారు. ప్రాజెక్టు వద్ద ఉన్న వరద పరిస్థితిపై ఏఈ సాకేత్ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వరద తీవ్రతను బట్టి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కాలేక్, మధుసూదన్ రెడ్డి, గోపాల్ రెడ్డి ,తదితరులున్నారు.

# కోనాపూర్‌లో నిండిన చెరువు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎక్కచెరువు నిండిపోయి అలుగు పారింది. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. చేపల వేటతో గ్రామంలో సందడి నెలకొంది. ఈ పరిణామం గ్రామరైతం గానికి శుభ సూచకంగా మారింది.

# పోచారం శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన వర్ని ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబా

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం వర్ని ఏఎంసి కి ఒక కోటి 50 లక్షలు మంజూరు చేయించిన బాన్సువాడ శాసనసభ్యులు, రాష్ట్రవ్యవసాయ సలహాదారుడు పోచారం శ్రీనివాస్ రెడ్డికి శనివారం నాడు సాయంత్రం వర్ని మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబా, పాలకవర్గ సభ్యులు పార్వతీ ప్రవీణ్, రమేష్ గౌడ్, సంతోష్ ఓరికే గంగాధర్ , అంబం నాగయ్య, మహిబూబ్ , సిబ్బంది సురేందర్ లు కలిసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ పోచారం శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపిన వర్ని ఏఎంసీ పాలకవర్గం ప్రతినిధులు. ఈ కార్యక్రమంలో వర్ని ఏఎంసీ పాలకవర్గం ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
17-08-2025


# లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్

- అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- ప్రమాదాల నివారణ కోసం జలాల్పూర్ - బడాపహాడ్ మార్గంలో రాకపోకల నిలిపివేత
- వాహనాల దారి మళ్ళింపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని స్వయంగా సమీక్షించారు. నిజామాబాద్ నగరంలోని లోతట్టు ప్రాంతాలతో పాటు వర్ని మండలం జలాల్పూర్ తదితర ప్రాంతాలలో కలెక్టర్ పర్యటించారు. జలాల్పూర్ వద్ద లో లెవెల్ వంతెన పై నుంచి ప్రవహిస్తున్న వరద జలాలను పరిశీలించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా జలాల్పూర్ - బడాపహాడ్ మార్గంలో రాకపోకలను నిలిపివేయించాలని అధికారులకు సూచించారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ ను దారి మళ్లించాలని అన్నారు. చెరువులు, కాల్వలు, కుంటలు, వాగులలోకి ఎవరు కూడా చేపల వేటకు, ఈత కోసం వెళ్లకుండా కట్టడి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధాన రహదారులపై నుంచి వరద జలాలు ప్రవహిస్తున్న చోట ఇరువైపులా పోలీసు బందోబస్తు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం సంభవించడం, ప్రజలు, పశువులు వరదలో చిక్కుకోవడం వంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రెండు రోజుల పాటు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసినందున, అధికారులు అందరూ తమతమ కార్యస్థానాలలో ఉంటూ పరిస్థితులను నిశితంగా పర్యవేక్షించాలని హితవు పలికారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే, వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సన్నద్ధమై ఉండాలన్నారు.

### గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయకూడదు

గోదావరి నదిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్న దృష్ట్యా, శ్రీరాంసాగర్ పరీవాహక ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు, గొర్ల కాపర్లు, చేపలు పట్టేవారు, రైతులు, సాధారణ ప్రజానీకం ఎవరు కూడా గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయకూడదని కలెక్టర్ సూచించారు. అంతకుముందు కలెక్టర్ నిజామాబాద్ నగరంలోని బోధన్ రోడ్ స్ట్రామ్ వాటర్ డ్రైనేజీలు పరిశీలించారు. స్థానికంగా నెలకొని ఉన్న పరిస్థితులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. వార్డు ఆఫీసర్లు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి, ఎలాంటి పరిస్థితులు తలెత్తినా సమర్ధవంతంగా ఎదుర్కొనేలా సన్నద్ధంగా ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని ఖాళీ చేయించాలని అన్నారు. ప్రమాదాలు జరిగిన తరువాత సహాయక చర్యలు చేపట్టడానికి బదులు, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడం ఎంతో శ్రేయస్కరమని అధికారులకు సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, నిజామాబాద్ మున్సిపల్ ఈ.ఈ మురళీ మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# దేశం గర్వించదగ్గ నాయకుడు అటల్ బిహారి వాజ్ పేయి

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



యావత్ భారతదేశం గర్వించదగ్గ నాయకుడు అటల్ బిహారి వాజ్ పేయి అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు స్వతంత్ర సమరయోధులుగా, క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర వహించిన వ్యక్తి భారతరత్న అటల్ జీ దేశం గర్వించదగ్గ నాయకుడని అన్నారు. జాతీయ పునః నిర్మాణం కోసం దేశభక్తి పెంపొందించే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో క్రియాశీలకంగా పనిచేసారన్నారు. రాజకీయంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం దేశ అభివృద్దే లక్ష్యంగా ప్రజా సేవే మార్గంగా ఏర్పాటు చేసిన జన్ సంఘ పార్టీ అధ్యక్షులుగా, తరువాత భారతీయ జనతా పార్టీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి పార్టీ అధ్యక్షునిగా పని చేసారన్నారు. మొదట రెండు ఎంపీ స్థానాలకే పరిమితం ఉన్న పార్టీని ప్రభుత్వం స్వాతహాగా ఏర్పాటు చేసేలాగా కృషి చేసిన గొప్ప రాజనీతి పరుడు అటల్ జీ అని కొనియాడారు. 3 సార్లు భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసి సూపరిపాలన అందించి చరిత్రలో ఎక్కిన నాయకుడని రాజకీయ భీష్మ పితామహుడుగా అటల్ జీ రాజకీయ పార్టీలకు అతీతంగా అందరు మెచ్చిన నాయకుడని అన్నారు. అటల్ జీ నాయకత్వంలోనే భారతదేశంలో విద్య, వైద్యం మౌలిక సదుపాయాల కల్పనకు బాటలు వేసారన్నారు. ఆర్థిక వ్యవస్థ పటిష్టకు ఆనాడు అటల్ జీ వేసిన పునాది నేడు మూడవ స్థానంలో భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని, విదేశాంగా విధానంతో సహా అన్ని రంగాలలో గణనియమైన సంస్కరణలు చూసిందన్నారు. పోఖ్రాన్ - 2 అనుపరీక్ష, లాహెూర్ డిక్లరేషన్ వంటి దౌత్య కార్యక్రమాల ద్వారా శాంతిని పెంపొందించడం జరిగిందన్నారు. అటల్ జీ సేవలు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయన జన్మదినం సందర్భంగా సూపరిపాలన దినంగా మనం అధికారికంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు. ప్రభుత్వాలు, అధికారం వస్తుంటాయి పోతుంటాయి, దేశమే మాకు ప్రధానం అన్న అటల్ జీ వ్యాఖ్యలు రాజకీయ నాయకులను ఎంతగానో ప్రేరేపిస్తాయన్నారు. నేటి యువ తరం, రాజకీయ నాయకులు అందరు అటల్ జీ ని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడిచి, అటల్ జి కలలు కన్న జాతీయ పునః నిర్మాణం కోసం అందరు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు మల్లేష్ యాదవ్, మాస్టర్ శంకర్, ప్రభాకర్, కోడూరు నాగరాజు, పుట్టవీరేందర్, హరీష్ రెడ్డి, పంచ రెడ్డి శ్రీధర్, మట్టం పవన్, పవన్ ముందడ, చిరంజీవి, ఇప్పకాయల కిషోర్, లక్కం భూమేష్, మురళి, సుగంధం హరీష్, వెంకట రాములు, నరేష్ గౌడ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణుడు నడిచిన ధర్మ మార్గం సమస్త మానవాళికి ఆదర్శం

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా నగరంలోని దుబ్బ లో గల శ్రీ కృష్ణ దేవాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతు ధర్మసంస్థపన కొరకు శ్రీ మహా విష్ణువు ఒక్కొక్క యుగంలో ఒక్కో అవతారం ఎత్తుతారని ద్వాపర యుగంలో ఎనిమిదో అవతారంగా శ్రీ శ్రీకృష్ణుడు జన్మించాడని, ప్రపంచాన్ని ధర్మ మార్గంలో నడిపించడానికి, ధర్మసంస్థపన కొరకు శ్రీ కృష్ణుడు నడిచిన ధర్మామార్గం సమస్త మానవాళికి నిదర్శం అన్నారు. మహాభారతం, భగవత్ గీత మొత్తం శ్రీ కృష్ణుని జీవిత వృతంషామే అన్నారు. ముఖ్యంగా భారతదేశం అంటేనే సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం అని చిన్నారుల దగ్గర నుండి యువతి యువకులు శ్రీ కృష్ణ, గోపిక వేశాధారణలో ఉట్టి కొట్టె కార్యక్రమాన్ని సంబరంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. నేడు ప్రపంచ దేశాలలో కూడా కృష్ణాష్టమిని పెద్ద ఉత్సవంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు. ధర్మో రక్షతి రక్షితః అంటే ధర్మాన్ని రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని అన్నారు. గోవుని దేవతగా పూజించే హిందువులు హిందువుల ఆరాధ్య దైవం అయినా గోవులని రక్షించాలని ప్రతి హిందూ కుటుంబం గోవులను సంరక్షించుకోవాలని, ఇంటికో గోమాతను పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు గోవుల సంరక్షణకు కఠినమైన చట్టాలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయాలన్నారు. దేశం ధర్మ మార్గం వైపు నడవడానికి ఆ కృష్ణుడి ఆశీర్వాదం దేశ ప్రజలందరి పై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ కేశ వేణు, 16 డివిజన్ మాజీ కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవళిక, శ్రీధర్, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యోగాతో పాటు సనాతన ధర్మం విలువలు నేర్పించడం గొప్ప విషయం

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

## రాష్ట్రస్థాయి యోగ విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




నేటి తరానికి యోగా ఆసనాలతో పాటు సామాజిక విలువలు, సనాతన ధర్మ విలువలను నేర్పించడం గొప్ప విషయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నిజామాబాద్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని సుభాష్ నగర్ లో గల దయానంద యోగ కేంద్రంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి యోగా విజేతల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని యోగా గురువులు విద్యార్థులకు చిన్ననాటి నుంచే విలువలతో కూడిన అంశాలను నేర్పించడం అభినందనీయం అన్నారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పుడు యోగా అనేది ప్రతి మనిషి జీవితంలో ఒక భాగమైందన్నారు. ప్రతి వ్యక్తి యోగ ను ఆచరిస్తూ శారీరక మానసిక ఆర్థిక అభివృద్ధి పొందడానికి యోగ మనకు ఎంతో తోడ్పడుతుందని వివరించారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ కూడా యోగ ఆచరిస్తున్నాయని యోగను నిరంతర సాధన చేయడం వల్ల రోగాల బారిన పడకుండా ఇమ్యూనిటీ పవర్ పెంచుకోవడానికి చాలా తోడ్పడుతుందని వివరించారు. జాతీయ స్థాయి పోటీలో కూడా మంచి ప్రతిభగలపరిచి జిల్లాకి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని కోరారు. యోగా క్రీడాకారులు బి. పద్మ, కృష్ణవేణి, ఆర్. ప్రియాంక, డి ప్రియాంక, నిత్య, ఎం. రిత్విక ఎం. అబ్బయ్య ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో అద్భుత ప్రతిమను ప్రదర్శించి మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు యోగ రామచందర్, అధ్యక్షుడు యోగ రత్న ఏ. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి టి. బాల శేఖర్, కార్యనిర్వాహణ కార్యదర్శి జి. సంగీత, కోశాధికారు ఎం. భూమా గౌడ్, సంయుక్త కార్యదర్శి ఎం. రఘువీర్, హెచ్. శ్రీనివాస్, శ్రీధర్ ప్రభాకర్, ఇతర యోగ శిక్షకులు సాధకులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్ పేయి సేవలు మరువలేనివి...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



భారత దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని అశోక్ అన్నారు.బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో శనివారం అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఆయన చేసిన చట్టాలు,నదుల అనుసంధానం పరిణతి చెందిన రాజకీయ నైపుణ్యంతో, విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి వైపుగా నడిపించిన నాయకుడని అన్నారు. నిరుపేదల సంక్షేమానికి ఆయన అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని గుర్తు చేశారు.అటల్ బిహారీ వాజ్ పేయి తన చివరి శ్వాస వరకు దేశం కోసం పోరాడిన మహెూన్నత వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి జంగం వెంకటేష్,మాజీ ఉప సర్పంచ్ న్యాలం శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు రామ్,శివ కార్యకర్తలు గంగా కిషన్ ,అశోక్, సాయిలు, ధర్మయ్య,గంగాధర్,అశోక్ పటేల్ , శంకర్,భూమ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ మండలం అమ్దాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అంకిత ,శ్రీజ, ప్రజ్వలు త్రిబుల్ ఐటీలో సీటు సాధించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలేవర్ ప్రభాకర్ రూ 3వేలు,పిఏసిఎస్ సీఈవో రాజేశ్వర్ 4వేలు,విశ్రాంత ఉపాధ్యాయుడు ఖలీల్ 7 వేలు నగదు పురస్కారాన్ని అందజేశారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ యువకులు,గ్రామస్తులు సంయుక్తంగా విద్యార్థినిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పోరెడ్డి గంగాధర్, పల్లెన్న,ప్రభాకర్,రూమ్మాజీ, రాజు, సాయన్న, అశోక్, సాయి, వెంకటేష్, రాము, అస్రార్, సాయిలు,సంతు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆలయ వార్షికోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





బోధన్ పట్టణంలోని బురుడు గల్లీ లో గల శ్రీ స్వయంభూ అనంతలక్ష్మీ నారాయణ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు గమరపేట శంకర్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం ఆలయ 28వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. వేకువ జాము నుండి పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకిలో స్వామివారిని మారుతి మందిరానికి తీసుకెళ్లి తిరిగి స్వామివారి ఆలయానికి తీసుకొచ్చి ఘనంగా కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. ఆలయంలో యజ్ఞం, హెూమం బురుడు గల్లీ కి చెందిన సింగం శేఖర్,విద్య దంపతుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఆలయానికి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులకు కర్నె రవి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఘనంగా ఆలయ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గమరపేట శ్రీను, జ్ఞానేశ్వర్, వెంకట్, ప్రశాంత్, సింగం శేఖర్, భాస్కర్, ప్రవీణ్, ఆకాష్ ,వినోద్, లింగం, నందు, నితిన్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఐ.డీ.ఓ.సీ లో కంట్రోల్ రూమ్ తనిఖీ చేసిన కలెక్టర్

## 08462 - 220183 కు సమాచారం అందించాలని సూచన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్




సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రభావిత ప్రాంతాల నుండి ఏమైనా ఇబ్బందులు ఏర్పడినట్లు సమాచరం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తితే కలెక్టరేట్ లో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08462 - 220183 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# నేటి నుండి బీహార్‌లో.. ఓట్ అధికార్ యాత్ర

మొదటి పేజీ తరువాయి)..




రాజకీయ మేధావులు చర్చించు కుంటున్న విషయం తెలిసిందే. రాజ్యాంగ వ్యవస్థలను అధికార పార్టీ తన గుప్పిట్లో పెట్టుకుందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్న విషయం తెలిసిందే. బిజెపి దొంగఓట్లతో అధికారంలోకి వచ్చిందని ఉత్పక్షాలు నిత్యం ఆరేపిస్తున్న ఆరోపణలో వాస్తవంతో ప్రజలు తేల్చాల్సింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఓట్ చోర్.. గది చోడ్ వంటి నినాదాలతో దేశవ్యాప్తంగా నిరస నలు, క్యాండిల్ ర్యాలీలో, ఉద్యమా లు చేపట్టింది. ఈ ఉద్యమాలు ఈనెల 22 నుండి సెప్టెంబర్ 7 వరకు అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహిం చడానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ, ఎలక్షన్ కమిషన్ మధ్య గుప్త సందేశం, ఎస్ ఐ ఆర్ ఓట్ల చోరీ అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతస్థాయిలో, పాదయాత్ర ద్వారా ప్రచారం నిర్వహిస్తే బీహార్ అధికార పక్ష కూటమి వ్యవహా రిస్తున్న తీరు, ఇటీవల 65 లక్షల ఓట్ల తొలగింపు తెరపైకి తెచ్చిన విషయం తెలిసిందే. అయితే ప్రతిపక్షాలు, రాహుల్ గాంధీ యాత్ర ద్వారా వారు ఓట్లను తొలగించారు.. మేం తిరిగి తెచ్చాం అన్న సందేశాన్ని రాహుల్ గాంధీ కూటమి ప్రజల్లో తీసుకుపోనున్నదని రాజకీయ విశ్లేషకులు విశ్లేషి స్తున్నారు. ఈ నినాదం మైనార్టీలు, వెనుకబడిన తరగతుల వర్గాలలో పెద్దగా ఎఫెక్ట్ ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేగాక ఆగ మేఘాల మీద స్పెషల్ ఇన్సెంటివ్ రీవియన్(ఎస్ ఐ ఆర్) పేరిట పెద్ద ఎత్తున ఓట్ల చోరీ జరిగిందని ఇప్పటికే ప్రచారం దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న విషయం కూడా తెలిసిందే. అంతేగాక ఇటీవల దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆధార్ ఎలక్ట్రోల్లో ఎలక్షన్ కమిషన్ రూపొందించిన 11 గుర్తింపు కార్డులలో ఆధార్ కార్డుల ను కూడా పరిగణలో తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసిన విషయం దేశవ్యాప్తంగా పాఠకులకు విధితమే. ఈ విషయాలపై దేశంలోని మెయిన్ స్ట్రీమ్ మీడియా బిజెపికి అనుకూ లంగా లైన్ తీసుకున్నప్పటికీ ఓట్ చోరీ వంటి సున్నితమైన అంశాలను సాధారణంగా ఓటర్ ల దృష్టి కిషర వేగంగా వెల్లిన విషయం తెలిసిందేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. రాహుల్ గాంధీ అతని మిత్ర పక్షం నాయకులు బిహార్ లో జరుగునున్న ఎన్నికల నేపథ్యంలో చేపట్టే 16 రోజుల పాదయాత్ర ఏ రాజకీయ ప్రక్షాలకు లాభం చేకూర్చ నున్నదో.. ఏ రాజకీయ పార్టీకి నష్టం చేకూర్చనున్నదో ఎన్నికల్లో ఈ యాత్ర ఫలితాలు ఆవిష్కృతమౌనున్నావి. కానీ ప్రజాస్వామ్య పరంగా స్పష్టమైన సందేశాన్ని మాత్రం ఒక వ్యక్తి... ఒక ఓటు... ఒక క్లియర్ జాబితా ప్రజాస్వామ్యానికి పునాదిఓటర్ల జాబితా శుద్ధి చేయడం అంటే అసలు సిసలు సిసలైన ఓట్లను కత్తిరించడ మా? అంటూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చే సందేశం దేశ ప్రజల్లో నమ్మకాన్ని స్థిరపరచనున్నదని విశ్లేషకులు భావిస్తున్నారు. బీహార్లో ఓట్ చోరి అనే నినాదం జరగబోయే బీహార్ ఎన్నికల్లో హీట్ క్రియేట్ చేయనున్నదని. అంతేగాక సామాజిక రాజకీయాలలో తీవ్రస్థాయిలో చర్చ జరి గే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్



రెంజల్ మండలంలోని కందకుర్తి అంతర్రాష్ట్ర సరిహద్దు వద్ద రెంజల్ పోలీసులు శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు లేని వాహనాలకు మోటార్ వాహనాల చట్టం కింద కేసులు నమోదు చేసి జరిమానాలు విధించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా, ప్రస్తుతం ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నదిని చూసేందుకు వస్తున్న ప్రజల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. నది వైపు వెళ్లే ప్రజలను నిలువరించడం చేయడం జరిగిందని,అలాగే, మహారాష్ట్ర నుంచి తెలంగాణకు అక్రమంగా చీప్ లిక్కర్ మరియు గంజాయి రవాణా జరగకుండా ఉండేందుకు ఆర్టీసీ బస్సులను కూడా పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతి- సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు

ప్రయాణీకుల అదనపు రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణమధ్య రైల్వే తిరుపతి సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ నెల 17న ఆదివారం తిరుపతిసి సికింద్రాబాద్ 07097), ఈ నెల 18న సోమవారం సికింద్రాబాద్ తిరుపతి (07098) ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్లే సిపిఆర్ఓ ఎ.శ్రీధర్ తెలిపారు. ఈ ప్రత్యేక రైళ్లు రేణిగుంట, రాజంపేట్, కడప, యర్రగుంట్ల, తాడిపత్రి, గుంటకల్, ఆదోని, మంత్రాలయం రోడ్, రాయిచూర్, కృష్ణా, యాద్గిర్, తాండూర్, వికారాబాద్, లింగంపల్లి, బేగంపేట్ రైల్వే స్టేషన్‌లలో ఆగుతాయి. ఈ ప్రత్యేక రైళ్లకు ఫస్ట్ ఎసి కమ్ సెకండ్ ఎసి, 2ఎసి, 3 ఎసి ఎకానమి, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉ ంటాయి.

## బోధన్‌లో వార్డులు పరిశీలించిన కలెక్టర్..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలో జలమయయ్యే వార్డులను జిల్లా కలెక్టర్ కృష్ణ రెడ్డి పరిశీలించారు. పట్టణంలోని 35,24వ వార్డు లలో పర్యటించారు. వర్షపు నీరు నిలువ ఉండకుండా తీసుకోవలిసిన చర్యలు వివరించారు. పట్టణం నుంచి ప్రవహించే నిజాం సాగర్ కాలువలను పరిశీలించి మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ వికాస్ మహాతో ,మున్సిపల్ అధికారులు ఉన్నారు.

## మాక్లూర్ కేంద్రంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





మాక్లూర్ కేంద్రం తోపాటు మండల పలుగ్రామాలలో శ్రీకృష్ణామి వేడుకలు ఘనంగా జరిపారు .మాక్లూర్, బోర్గం, గోటు ముకుల, వల్లబాపూర్, ముత్యంపల్లి, ఒడ్డడ్ పల్లి,, మదన్ పల్లి,చికిలి, గ్రామాలలో శనివారం గోకులష్టమి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. యాదవకులస్తులంత ఉదయం నుండి భక్తి శ్రద్ధలతో, గ్రామాలలో యాదవవాడలలో ఏర్పాటు చేసుకున్నటువంటి శ్రీకృష్ణ పరమాత్ముని విగ్రహాలవద్ద పచ్చని పందిరివేసి,ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. ఉదయం నుండి వానకురుస్తున్న లెక్కచేయకుండా డీజే లుపెట్టి యువత డాన్సులు చేశారు. యువకులంతా ఉత్తికొట్టే కార్యక్రమంలో పోటీపడి ఉట్టి కొట్టారు. బాలబాలికల రాదాకృష్ణ వేషాదారణ చూపరులను ఆకట్టుకున్నాయి. ముందుగా యాదవ కులస్తులందరు గోపాల కల్వకార్యక్రమం నిర్వహించారు. భక్తులందరికి కృష్ణ పరమాత్ముని ప్రసాదంగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు, కమిటి మెంబర్లు, పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




ఎడపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం సెలవు దినం కావడంతో,విద్యార్థులు,ఉపాధ్యా యులు ఒక్కరోజు ముందుగానే వేడుకల్లో పాల్గొని ఆనందోత్సాహాలతో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను రాధా కృష్ణుని వేషధారణలో ముస్తాబు చేశారు. రంగురంగుల దుస్తులు,నెమలి ఈకల కిరీటాలు, వేణువులతో పిల్లలు చూడము చ్చటగా కనిపించారు. ఈ వేడుకల్లో భాగంగా, జాన్కంపేట్ గ్రామంలోని ఇమేజ్ పబ్లిక్ స్కూల్‌తో పాటు పలు గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలల్లో ఉట్టి కొట్టే పోటీలు ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులు, ఇతర విద్యార్థులు ఈఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరూ ఒకరితో ఒకరు పోటీ పడుతూ,ఉట్టిని కొట్టేందుకు ప్రయత్నించారు. కార్యక్రమం ముగిసిన తర్వాత, విద్యార్థులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ వేడుకల్లో పాల్గొని పిల్లలను ప్రోత్సహించారు. ఈకార్యక్రమం మండలంలోని విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేయడంతో పాటు, పండుగల ప్రాముఖ్యతను తెలియజేసిందని,ఈ సంప్రదాయ వేడుక విద్యార్థుల్లో ఆనందాన్ని నింపిందని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## భారీవర్షాల నేపథ్యంలో ఠాణాకలాన్‌లో ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి







ఎడపల్లి మండలం,ఠాణాకలాన్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా కూలిపోతున్న ఇంటినుండి ఒక కుటుంబాన్ని అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించారు. దేగ రాజమణి, దేగ శిరీషలకు చెందిన ఇంటి పైకప్పు వర్షాల ధాటికి పూర్తిగా పెచ్చులు ఊడిపోయి కూలిపోయే స్థితికి చేరుకుంది. దీంతో అధికారులు వెంటనే స్పందించి,ఆకుటుంబాన్ని ఠాణాకలాన్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల భవనంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి మార్చారు. ఇక్కడ వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ,ఎడతెరిపిలేని వర్షాల వల్ల బలహీనంగా మారిన ఇళ్ళలో నివసించే వారు వెంటనే అధికారులను సంప్రదించాలని అధికారులు సూచించారు. గ్రామస్తులు కూడా అప్రమత్తంగా ఉ ండాలని, ఏదైనా ఆపద సంభవిస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని కోరారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల సందడి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శనివారం అష్టమి తిథి కావడంతో, ఆలయ ప్రాంగణంలో ఉన్న పవిత్రమైన అష్టముఖీ కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించేందుకు వందలాదిగా భక్తులు తరలివచ్చారు. శనివారంతో కూడిన అష్టమి లేదా అమావాస్య రోజున ఈకోనేరులో స్నానం చేస్తే సకల పాపాలు తొలగి పుణ్యం లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈనమ్మకంతోనే, తెల్లవారుజాము నుంచే వర్షాన్ని సైతం లెక్కచేయ కుండా భక్తులు ఆలయానికి చేరుకున్నారు. భక్తి శ్రద్ధలతో ఓం నమోనారాయణ అనే అష్టాక్షరి మంత్రాన్ని జపిస్తూ కోనేరు చుట్టూ ప్రదక్షిణలు చేసి, ఎనిమిది దిక్కులకూ నవధాన్యాలను సమర్పించారు. పుణ్యస్నానాలు పూర్తయిన తర్వాత భక్తులు శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొందరు భక్తులు ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ వ్రతాలు కూడా చేశారు. ఈ విశేష పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం అంతా భక్తి వాతావరణంతో నిండిపోయింది. ఈ మేరకు ఆలయ సిబ్బంది భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఎడపల్లి పోలీసులు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.

## బిల్లులపై రాష్ట్రపతికి, గవర్నర్లకు గడువు ఉండదు

(మొదటి పేజీ తరువాయి)..

విధుల్లో ఏవైనా లోపాలు ఉంటే అనవసరమైన న్యాయ జోక్యాల ద్వారా కాకుండా రాజ్యాంగపరమైన యంత్రాంగాల ద్వారా సరిదిద్దాలని సూచించింది. అయితే గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించడంపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. అనంతరం దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గడువు విధింపుపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

## ఎడపల్లి మండలంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



శ్రీకృష్ణాష్టమి పండుగను పురస్కరించుకుని ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు గోకులాష్టమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ తమ ఇళ్లలో శ్రీకృష్ణుడి ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించి,పగలు ఉపవాసాలు పాటించారు. సాయంత్రం మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమాలు ప్రజలను, యువకులను, చిన్నారులను ఎంతగానో ఆకట్టుకు న్నాయి. ఈ పోటీలో యువకులు ఒకరితో ఒకరు పోటాపోటీగా పాల్గొన్నారు. హనుమాన్ ఆల యాల వద్ద ప్రత్యేకంగా భజనలు చేస్తూ యువకులు ఉత్సాహంగా ఉట్టి కొట్టేందుకు ప్రయత్నిం చారు. జాన్కంపేట్ గ్రామంలో చిన్నారులను శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో అలంకరించడం ఈ వేడుకలకు మరింత శోభను తెచ్చింది. ఇలా అలంకరించిన చిన్నారులు కూడా ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని అందరినీ అలరించారు. ఉట్టి కొట్టిన అనంతరం ప్రజలందరికీ ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈవేడుకల్లో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణాష్టమిని సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు.

## కందకుర్తి వద్ద పెరిగిన గోదావరి ఉధృతి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీనికి తోడుగా మంజీరా నది నుంచి కూడా భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో గోదావరి ప్రవాహం మరింతగా పెరిగింది. ప్రస్తుతం కందకుర్తి వద్ద ఉన్న శివాలయం నది వరద ఉధృతికి మునిగిపోయే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొన్నారు. ప్రతి ఏటా వర్షాకాలంలో ఈ ప్రాంతంలో గోదావరి నది ఉప్పొంగుతుందని,దానితో శివాలయం పూర్తిగా మునిగిపోతుందని వారు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999